


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 83 | కర్నూలు | బుధవారం16 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

**మే 2న రానున్న ప్రధాని మోడీ**
**మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే**
**కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు**



అమరావతి,ఏప్రిల్15(శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ– ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

# దేశ ప్రజలకు కేంద్రం గుడ్‌న్యూస్



న్యూఢిల్లీ: దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆస్పత్రుల్లో మెడిక్లెయిమ్ ప్రక్రియ వేగవంతం చేయడంపై చర్యలు చేపట్టింది. ఆరోగ్య బీమా క్లెయిమ్ ఆథరైజేషన్‌ను 1 గంటలో.. తుది సెటిల్మెంట్‌ను 3 రోజుల్లో పూర్తి చేయడం తప్పనిసరి చేయాలని కేంద్రం భావిస్తోంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలతో బీమా క్లెయిమ్, అప్లికేషన్ ఫారమ్‌లను సులభంగా అర్థం అయ్యేలా రూపొందించనుంది. ప్రతి భారత పౌరుడికి 2047 నాటికి ఆరోగ్య బీమా కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం చర్యలు తీసుకుంటోంది. మెడిక్లెయిమ్ ప్రాసెసింగ్‌ను డిజిటల్‌గా ప్రమాణీకరించేందుకు నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చెయ్యాలని నిర్ణయించింది. 2024 జులై నాటికి 34 బీమా సంస్థలు.. 300 ఆసుపత్రులు నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్‌లో చేరాయి. మొత్తం 2 లక్షల ఆసుపత్రులను నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్‌లో భాగం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. క్లెయిమ్ ప్రాసెసింగ్ వేగవంతం అయితే ప్రజల్లో ఆరోగ్య బీమాపై నమ్మకం పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కొన్ని సందర్భాల్లో బీమా కంపెనీలు క్లెయిమ్‌లను పూర్తిగా తిరస్కరిస్తున్నాయి. దీనిపై నియంత్రణ అవసరం అని కేంద్రం భావిస్తోంది. ఇక, క్లెయిమ్ తిరస్కరణలను తగ్గించేందుకు బీమా నియంత్రణ సంస్థ 2024లో కొత్త నియమాలు విడుదల చేసింది.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు

# కేబినెట్ ఆమోదం

**రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం**
**రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం**
**నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత**
**విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట**
**టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు**
**30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం**
**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**



అమరావతి,ఏప్రిల్15 (శ్రీచక్ర) : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ–హిల్ –3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷–లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ– నిర్ణయాలకు సైతం మంత్రివర్గం (మిగతా 2లో )

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

**ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి**
**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర) దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు.పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు–న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ– రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు– గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷–లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది.దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

**ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**
**ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**
**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ,ఏప్రిల్15( (శ్రీచక్ర)): రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు– ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని



వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా 400 కోట్ల బకాయిలను కూడా రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ–ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ–పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే  ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం  కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు  ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి.  స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

మెదటిపేజీ తరువాయి...

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు.  రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ- సెక్టార్కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే  కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.  శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

# ఎపిలో ప్రత్యేక ఉపాధ్యాయపోస్టుల భర్తీ

## 2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు

అమరావతి,ఏప్రిల్15 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ ప్రక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక ప్రక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని, వారికి అనుకూలమైన పాఠ్యక్రమాలను రూపొందిస్తారు. వారు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో,



వారి సమాజంలో సమానంగా ఉండేందుకు గల అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడానికి తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. విద్యా రంగంలో సమానత్వాన్ని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ద్వారా, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్రతను పెంచాలని ఆశిస్తోంది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడనుంది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉంటు-ంది. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది.

# సాంప్రదాయబద్ధంగా కుంభోత్సవం



శ్రీశైల ప్రతినిధి  లోక కళ్యాణం కోసం శ్రీ భ్రమరాంబికా దేవి వారికి ఈరోజు (15.0 4.2025)న సాంప్రదాయబద్ధంగా కుంభోత్సవం జరిపించబడుతుంది. ప్రతి సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే మంగళ లేదా శుక్రవారంలో ఏ వారం ముందుగా వస్తే ఆ రోజు అమ్మవారికి సాత్విక బలిని సమర్పించేందుకు ఈ విశేష ఉత్సవం  నిర్వహించడం సంప్రదాయం. ఉత్సవంలో గుమ్మడికాయలు కొబ్బరికాయలు నిమ్మకాయలు అన్న రాసి మొదలైనవి అమ్మవారికి సాత్విక బలిగా సమర్పించడం జరుగుతుంది. కాగా ఈ ఉదయం జరిగిన కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అర్చక స్వాములు, వేద పండితులు, డిప్యూటీ కార్యనిర్వాహణాధికారిని ఆర్ ర మాణమ్మ, సహాయ కార్య నిర్వహణ అధికారులు ఎం హరిదాసు పరివేక్షకులు, కే అయ్యన్న సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం మీద ఈ ఉత్సవంలో దాదాపు 5వేలకు పైగా గుమ్మడికాయలు ఐదువేలకు పైగా కొబ్బరికాయలు సుమారు 60 వేలకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం కుంభం అమ్మవారికి సాత్విక బలిగా సమర్పించడం జరుగుతోంది. ఈ ఉత్సవంలో అధిక పరిమాణంలో పసుపు కుంకుమలను అమ్మవారికి సమర్పిస్తారు ఈ పసుపు కుంకుమలను సమర్పణకి శాంతి ప్రక్రియ అని పేరు ఇక స్థానిక వ్యాపార సంఘం వారు గుమ్మడికాయలు కొబ్బరికాయలు వండిన అన్నం అమ్మవారికి సాత్విక బలిగా సమర్పిస్తున్నారు. తాగా కుమోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం ప్రాతక్కాల పూజలు అనంతరం శ్రీ అమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణ పూజ ఖడ్గమాల అష్టోత్తర కుంకుమ పూజలను పారాయణాలు నిర్వహించారు ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్నీ అమ్మవారికి ఏకాంతంగా గర్వించబడ్డాయి తరువాత అమ్మవారి ఆలయంలో రజకుల చేత ప్రత్యేక ముగ్గు వేయించబడి శ్రీ చక్రం వద్ద విశేష పూజలు చేయబడ్డాయి దీనికి రజక రంగవల్లి అని పేరు తర్వాత సాత్విక బలికి సిద్ధం చేయబడిన కొబ్బరికాయలు గుమ్మడికాయలకు పూజారికాలు జరిపించబడ్డాయి అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి. ఈ మొదటి విడత సాత్విక బలి సమర్పణకు తర్వాత హరిహరాయ గోపురం ద్వారం వద్దగల మహిషాసురమర్ధిని అమ్మవారికి కోటమ్మవారికి ప్రత్యేక పూజారికాలు జరిపించి సాత్విక బలిగా కొబ్బరికాయలు గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి కాగా ఈ ఉత్సవంలో భాగంగానే సాయంకాలం శ్రీ మల్లికార్జున స్వామి కి ప్రదోషకాల పూజలు అనంతరం అన్నాభిషేకం జరిపించబడుతుంది. స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహం మండపం వద్ద వండిన అన్నం కుంభ రాశిగా వేయబడుతుంది తర్వాత సాంప్రదాయాన్ని అనుసరించి శ్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధాన ఘట్టం ప్రారంభం అవుతుంది తర్వాత రెండో విడత సాత్విక బలికి సమర్పించబడుతుంది చివరిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పిండి వంటలతో అమ్మవారికి మహానివేదన చేయడం జరుగుతుంది కాగా ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామ దేవత అంకాలమ్మకు కూడా ఈ ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

## పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన సత్యం




రామచంద్రపురం, ఏప్రిల్ 15(శ్రీచక్ర) కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన కర్తవ్యమని, వారి సంక్షేమం కోసం పార్టీ అధిష్టానం కట్టుబడి పని చేస్తుందని  రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టిసుభాష్‌తండ్రి,సత్యంపేర్కొన్నారు. మంగళవారం ఆయన బూత్ నెంబర్ 20, 21, 22  లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఇతర సభ్యులకు సత్యం చేతుల మీదుగా పార్టీ సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కోటికి పైగా సభ్యులు చేరి చరిత్ర సృష్టించారని, ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, ఆపద సమయంలో ఇన్సూరెన్స్ వచ్చేలా మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమని, వారి సంరక్షణ చూసుకోవడం మాబాధ్యత అన్నారు. నీతి, నిబద్ధతకు, క్రమశిక్షణకు తెలుగుదేశం పార్టీ మారుపేరని అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా రాజు. నాయుడు విశాఖపట్నం బదిలీ.



రామచంద్రపురం , ఏప్రిల్ 15(శ్రీచక్ర)రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ సిబ్బంది బదిలీల్లో బాగంగా అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కే.వి. ఆర్. రాజు రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కానున్నారు. ప్రస్తుతం రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అయ్యప్ప నాయుడు  గ్రేటర్ విశాఖ  బదిలీ అయ్యారు.అయితే  అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా ఇంకా ఎవరిని నియమించలేని కారణంగా అక్కడ అమలాపురంలో నియమించిన అనంతరం రాజు ఇక్కడ రామచంద్రపురంలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టే ఆకాశం ఉంది .

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఏజీఎమ్ నర్రా.శ్రీకాంత్




కోట ఏప్రిల్15 (శ్రీచక్ర ) : కోట : కోట శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపును సాధించిన వారికి అభినందన సభను  జిల్లాఏ.జి.యమ్‌నర్రా.శ్రీకాంత్‌ఆధ్వర్యంలో  ఏర్పాటుచేశారు.అదేవిధంగా నేషనల్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ లో పాల్గొని ఎంపికైనవారిలో 251మంది విద్యార్థులు ఆయా విభాగాలలో బహుమతులు గెలుచుకున్నారు.సుర్తాని నిషిత్ కుమార్ మొదటి బహుమతిగా ల్యాప్ టాబ్, వేదకార్తికేయ ట్యాబ్ ప్రశంసా పత్రాలు ఏ.జి.యమ్ నర్రా.శ్రీకాంత్ చేతులు మీదుగా అందుకున్నారు.ఈ విద్యార్థులతోపాటుగా ట్యాబ్ లు, జ్యామిట్రి బాక్స్ లు, గోల్డ్ మెడల్స్, మరియు ప్రశంసా పత్రాలు మిగిలిన విద్యార్థులు పొందారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానాన్నిపెంపొదించేశ్రీచైతన్యవిద్యావిధానాన్నివిద్యార్థుల  తల్లిదండ్రులు,ప్రముఖులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌చిరంజీవి,డీన్ శివయ్య, కో- ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రేవంత్‌ఉ,పాధ్యాయబృందంపాల్గొనివిద్యార్థులను  అభినందించారు.

## వచ్చే నెల 12 నుంచి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

అమరావతి :ఏప్రిల్ 15మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్ష తేదీలను కూడా విడుదల చేసింది కూటమి సర్కార్,ఈరోజు నుంచి ఫీజులు చెల్లించవచ్చు. 22వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఈ పరీక్షలను ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. త్వరలో సబ్జెక్టుల వారీగా షెడ్యూల్ అందుబాటులోకి రానుంది. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర్ణత నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫలితాలు విడుదల ఏపీ ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర్ణత నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండియర్ పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉంది.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమంపై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని లఘు చిత్రాలతో పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో 1062 " నేను సైబర్ స్మార్ట్ " అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 84,838 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.

## కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర 'దిశ' కమిటీ సభ్యుడు



కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబును రాష్ట్ర అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక 'దిశ' కమిటీ సభ్యులు పేరపోగు చిన్న పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నగరపాలకకార్యాలయంలోకలిసి,శాలువా కప్పి సత్కరించారు. ఇటీవల దిశ కమిటి సభ్యులుగా నియమించిన పవన్‌ను కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## 'పురమిత్ర' ద్వారా పౌరులకు సులువుగా ప్రభుత్వ సేవలు

### ప్రతి ఒక్కరూ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు సులువుగా ప్రభుత్వ సేవలు అందించేందుకు రూపొందించిన 'పురమిత్ర' యాప్‌ను నగరంలో ప్రతి పౌరుడు డౌన్లోడ్ చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సమస్యల ఫిర్యాదులు, వివిధ రకాల పన్నులు చెల్లింపులు వంటి అనేక రకాల సేవలను పౌరులు తమ మొబైల్ నుండే సులువుగా పొందవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 9552300009 ఈ నెంబర్ ద్వారా వాట్సాప్‌లో పలు రకాల సేవలు పొందగలరని కమిషనర్ వెల్లడించారు. పన్ను చెల్లింపులు, ఫిర్యాదులు, దరఖాస్తులు, పరిశుభ్రత, ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, పట్టణ పేదరిక నిర్మూలన, ఇంజినీరింగ్, వీధి దీపాలు, రెవెన్యూ (పన్నులు, లీజులు) వంటి సేవల కోసం కార్యాలయాల చుట్టూ పౌరులు తిరగాల్సిన అవసరం ఇక లేదని, తమ మొబైల్‌లోనే నిర్దిష్ట సమయంలోపు సమస్యకు పరిష్కారం పొందగలరని కమిషనర్ స్పష్టం చేశారు.

# పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం

## పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య










కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): పిల్లలు, మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం అని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మరియు ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చే తల్లులు వారి ఆరోగ్యం పట్ల వహించాల్సిన శ్రద్ధ, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సరైన చర్యలు గురించి అవగాహన కల్పించడమే పోషణ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. గర్భవతులు రక్తహీనతకి గురి కాకుండా అవసరమైతే ఐరన్ ఫోలిక్ యాసిడ్ ను సప్లిమెంట్ గా తీసుకోవాలన్నారు. అదే విధంగా ట్రైమెస్టర్ లో తీసుకోవాల్సిన ఇంజెక్షన్ సరైన సమయానికి చేయించుకోవాలన్నారు... డెలివరీ అయిన తర్వాత 3 నెలల వరకు పిల్లలకు తల్లి పాలు ఇవ్వాలని, సంవత్సరం లోపల ఉండే పిల్లలకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు... 3 ఏళ్ల పాటు పిల్లల గురించి వారికి ఇవ్వాల్సిన న్యూట్రీషన్ల గురించి అవగాహన ఉండాలన్నారు.. పిల్లలకు జంక్ ఫుడ్ లాంటివి అలవాటు చేయకుండా చిరుధాన్యాల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం చేసి పిల్లలకి పెట్టాలన్నారు... రాష్ట్ర ప్రభుత్వం గర్భవతులకు పోషన్ ట్రాకర్ ద్వారా టేక్ హోమ్ రేషన్ కిట్లను కూడా ఉన్నారన్నారు. 0 నుండి 5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు చాలామందికి బర్త్ సర్టిఫికెట్లు లేవని, ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ శాఖ సమన్వయంతో కలిసి పనిచేసి బర్త్ సర్టిఫికెట్ లేని పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ లు ఇప్పించే విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు... అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ కి వచ్చే పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ ఉందో లేదో వెరిఫై చేయాలన్నారు.. అదే విధంగా గర్భవతుల రిజిస్ట్రేషన్ పోర్టల్ లో రిజిస్టర్ అయిన వారికి సర్టిఫికెట్ అందిందో లేదో కూడా వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జెడి రోహిణి మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలని శక్తి వంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . పిల్లలకు చక్కెర , మైదాపిండి , చాక్లెట్ లు లేని మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారు ఒబిసిటీ కి చేరుకోకుండా చర్యలు తీసుకోవాలని తద్వారా వారిని శక్తివంతులుగా తయారు అవతారన్నారు. గర్భవతులు ఆహార నియమాలను పాటిస్తూ అంగన్వాడి కేంద్ర ఆహారాన్ని తీసుకోవాలని , తగిన వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. ఐ సి డి ఎస్ పిడి నిర్మల మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖు నుండి 22 తేదీ వరకు జరుగుతున్న పక్షం రోజుల పోషణ్ పక్వాడ అవగాహన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం కొరకు ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలు, సూచనలు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గర్భవతి నుండి రెండు సంవత్సరాల శిశువు అయ్యేంతవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల సంరక్షణ చేయాలని అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని మరియు పిల్లల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని సూచించారు.డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులు , బాలింతలు సరైన అవగాహన లేక అనారోగ్యాలు పాలవుతున్నారని వారు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ పై డిఆర్డిఏ సిబ్బంది అవగాహన కల్పిస్తారని దానిని వినియోగించుకుని గర్భవతులు, బాలింతలు ప్రకృతి వ్యవసాయం ద్వారా వారికి కావలసిన రసాయనాలు లేని పోషక ఆహారాన్ని పండించుకోవాలని తెలిపారు. డిఎంహెచ్ఓ శాంతి కళ మాట్లాడుతూ గర్భవతులు మరియు బాలింతల కు కావలసిన ఐరన్ సప్లిమెంట్లు, టీకాలు, మందులు, ఆరోగ్య సూచనలు ఆశా వర్కర్లు , ఏఎన్ఎం ల ద్వారా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలుసుకొని పిల్లలకు 6 నెలల దాకా తల్లిపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. వెయ్యి రోజులు వరకు పిల్లలను వారి పెరుగు దల ను నిశితంగా గమనించాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని కోరారు. అంతకుముందు మిల్లెట్ లతో తయారు చేసిన పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శన స్టాల్స్‌ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిడిపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ సుశమీంద్ర తీర్థుల ఆరాధన

### - స్వర్ణ రథంపై శ్రీ సుశమీంద్ర తీర్థుల చిత్ర పటం ఊరేగింపు -టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ









మంత్రాలయం , ఏప్రిల్ 15(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు సుశమీంద్రతీర్థులు ఆరాధన వేడుకలు కమనీయంగా జరిగాయి. మంగళవారం పీఠాధిపతులు సుభదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీ సుశమీంద్రతీర్థుల చిత్ర పటాన్ని స్వర్ణ రథోత్సవంపై ఊరేగించారు. ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు.అనంతరం సుశమీంద్రతీర్థుల బృందావనాన్నికి విశేష అభిషేకాలు నిర్వహించారు. చిత్రపటాన్ని స్వర్ణరథం పై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ భాజా భజంత్రీలు, భక్తుల హర్షధ్వానాలు మధ్య వైభవంగా ఊరేగించారు.సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవతలకు అభిషేకాలు చేసి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ:- సుశమీంద్రతీర్థుల ఆరాధన మహోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి టిటిడి ఏఈఓ మోహన్ రాజ్ శ్రీవారి వస్త్రాలను తీసుకువచ్చారు. వారికి మఠం అధికారులు మఠం ముఖద్వారం దగ్గర మఠం వరకు స్వాగతం పలికారు. పట్టువస్త్రాలను పీఠాధిపతులకు అందజేశారు.పట్టువస్త్రాలు రాఘవేంద్రస్వామి మూల బృందావనం దగ్గర నుంచి ప్రత్యేక పూజలు చేశారు. స్వామిజీ సుశమీంద్ర తీర్థ మూల బృందావనానికి శ్రీవారి వస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత పండిత కేసరి రాజా యస్ గిరియ్యాచారులు , మఠం ఏఏఓ మాధవశెట్టి , మేనేజర్లు సురేష్ కోనపూర్ , వెంకటేష్ జోషి , సహయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , పిఆర్వో హోనళ్ళి వ్యాసరాజాచార్ , మఠం సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లలను చాకచక్యంగా పట్టుకున్న తిరుచానూరు పోలీసులు.




తిరుపతి రూరల్ తిరుచానూరూ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళంకు చెందిన ఐదు మంది పిల్లలుఆమన్, ఆసిఫ్(అన్నదమ్ములు)వెంకటేష్, వాసు,మిథున్వర్ధన్(12 నుంచి 15 సంవత్సరాల) కలిసి పాండిచ్చేరి చూడాలని ఆశతో వెళ్లారు.పోలీసుల కథనం మేరకు నిన్నటిది మంగళంకు చెందిన ఐదు మంది పిల్లలు కలిసి పాండిచ్చేరి చూడాలని ఆశతో కలిసి మాట్లాడుకుని ఇంటిలో ఉన్న 3000 రూపాయలు తీసుకొనిపాండిచ్చేరి చూడాలని కోరికతో మధ్యాహ్నం 12:00 సమయంలో ట్రైన్లో వెళ్ళిపోయారు, పాండిచ్చేరి చేరుకోగానే అర్ధరాత్రి సమయంలో భయం వేసి నైట్ టైం పడుకోవడానికి దగ్గర్లో ఉన్న లాడ్జి కి వెళ్లారు లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు వైసీపీ పార్టీకి చెందిన వారు అరెస్ట్ : కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్




కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): ఈ నెల 13 వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో కల్లూరు మండలం డి మార్ట్ వెనకాల గల టీడీపీ ఆఫీస్ మీద దాడి చేసి అందులో ఉన్న శేఖర్ గౌడ్ అనే వ్యక్తిని ఇంకా కొంతమందిని వేట కొడవళ్ళు, కత్తులతో చంపడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అరెస్టు చేయడం జరిగిందని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 13 వ తారీకు సాయంత్రం ఏడు గంటల సమయంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి అదే రోజు రాత్రి శేఖర్ గౌడ్ తండ్రి భూషణ్ గౌడ్ వయస్సు 32 సం,, బృందావన్ నగర్ కర్నూల్ అను అతని పిర్యాదు మేరకు కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 127/2025 గా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తులను వేట కొడవల్లను స్వాధీనం చేసుకొని కోర్టు వారి ఎదుట హాజరు పెట్టడం జరిగినది. ముద్దాయిల వివరాలు ఎ1 భూపని ప్రభాకర్ నాయుడు, తండ్రి వెంకట నాయుడు, వయస్సు 33 సం,,కర్నూల్, ఎ2 కాశి ఏ కాశి బాబు తండ్రి నాగేశ్వర్ రావు వయస్సు 29 సం,, కర్నూల్, ఏ3 రహంతుల్లా తండ్రి ఫిరోజ్‌వయస్సు 29 సం,,ఏ4 పటన్ సలాం ఖాన్ వీరందరూ వైసిపికి చెందిన వారేనలుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ కర్నూల్ ఫోర్త్ టౌన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్ఐ చంద్ర శేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక పిఆర్వో బదిలీ



కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): నగరపాలక సంస్థ పిఆర్వోగా పనిచేస్తున్న కే.యల్.యన్. రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను ప్రకాశం జిల్లా పొదిలి మున్సిపాలిటీ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి యస్.సురేష్ కుమార్ మంగళవారం జీవో నెంబర్ 303 విడుదల చేశారు. కాగా ఇప్పటికే ఆయన నందికొట్కూరు, డోన్, నగరి, పుత్తూరు మున్సిపాలిటీలకు కమిషనర్‌గా పనిచేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కర్నూలు నగరపాలక సంస్థకు వచ్చిన ఆయనను మంగళవారం పొదిలి మున్సిపాలిటీకి ప్రభుత్వం బదిలీ చేసింది.

# ఉపాధి హామీ పథకం పనుల్లో భారీగా అవకతవకలు

**ఉపాధి హామీ పథకం కార్యాలయ అధికారులు,సిబ్బందిపై ధ్వజమెత్తిన జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్,,,**
**ఉద్యోగం పోతే వదులుతామా ? ఆర్ఆర్ యాక్ట్ కింద రికవరీ చేస్తామని పీడి ఆదేశాలు...,**
**మొక్కలు నాటకనే గుంటలు చూపించి పేమెంట్ డ్రా చేసిన వైనం....**
**ఉద్యోగం వద్దనుకున్నావా ? ఏపీఓను మందలించిన జిల్లా పీడి శ్రీనివాస ప్రసాద్....,**









కోట ఏప్రిల్ 15 (శ్రీ చక్ర): ఉద్యోగం పోతే వదలతామా ? ఆర్ఆర్ యాక్ట్ క్రింద రికవరీ చేస్తాం.ఉద్యోగం వద్దనుకున్నావా అంటూ స్థానిక కోట ఏపీఓపై ధ్వజమెత్తిన జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్.ఉపాధి హామీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని జిల్లా పీడీ శ్రీనివాస ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే ఇటీవలన ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగాయని అందరికీ తెలిసిందే.అయితే ఈ అవకతవకలపై ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలను జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కోట ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ పథకం జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్,గూడూరు ఏపీడి వరప్రసాద్ లు హాజరయ్యారు.అయితే పలు అనివార్య కారణాలవల్ల ఇటీవలన ఉపాధి హామీ కార్యాలయంలో 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం జరిగింది. అనంతరం గత కొద్ది రోజుల క్రితం ఉపాధి హామీ కార్యాలయంలో ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు,ఒక సీఈఓ బదిలీలపై మరొక చోటకు వెళ్లడం జరిగింది.అయితే గత కొన్ని రోజుల నుండి పలు కారణాలతో ఉన్నవారిని తీసేయడం వారి స్థానంలో మరొకరిని తీసుకోవడం జరిగింది.ఈ క్రమంలో ప్రస్తుతం నిర్వహించిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీలను పరిశీలిస్తే మండలంలోని 21 పంచాయతీల్లో ప్రింటెడ్ రిజిస్టర్ లు ఉపయోగంలో లేకపోవడం,అత్యధికంగా నేమ్ బోర్డులు,మస్టర్ లు,జాబ్ కార్డులు లేవని బహిరంగంగా నిర్ధారణ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ లు పీడీ కి తెలిపారు. అదేవిధంగా పలు పంచాయతీల్లో మొక్కలు నాటకుండానే గుంటలు చూపించి నగదు స్వాహా చేశారని సామాజిక తనిఖీల్లో బయటపడడం జరిగింది.అంతేకాకుండా ప్రీ మెజర్మెంట్ చేయకనే పేమెంట్ బిల్లులు చేశారని డి ఆర్ పీ లు పీడీ కి ఇచ్చిన నివేదికలో నిజ నిజాలు బయటపడ్డాయి.అంతేకాకుండా పలు పంచాయితిల్లో మస్టర్ లు,నేమ్ బోర్డులు,ప్రింట్ రిజిస్టర్ లు నిర్వహించ లేదని,వర్క్ ఫైల్స్ అసంపూర్తిగా ఉన్నట్లు తెలిపారు.మస్టర్ లలో కూలీల సంతకాలు లేవని తెలిపారు.కొన్ని మస్టర్ లలో సంతకాలు ఒకటేగా ఉన్నాయని గుర్తించారు.రిజిస్టర్లు కూడా సక్రమంగా నిర్వహించడం లేదని జిల్లా పిడి స్థానిక ఉపాధి హామీ అధికారులు,సిబ్బంది పై ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయితీలో జరిగిన పలు అవకతవకలపై ఏపీవో,టిఏ, ఎఫ్ఏ లు పూర్తి బాధ్యత వహించాలన్నారు.అదేవిధంగా బాధ్యులు ఎలాంటి వారైనా రికవరీ కట్టాల్సిందేనని సామాజికతనిఖీ వేదిక లో పీడీ తెలియజేశారు.ఓ పంచాయతీ లో 26 పనులకు ఒక పనికి మాత్రమే చెక్ మెజర్మెంట్ చేశారని డి ఆర్ పీ లు పీడీ కి తెలిపారు.అదేవిధంగా మరొక పంచాయతీ లో 400 మొక్కలు నాటకనే నాటారని పేమెంట్ ఇచ్చారన్నారు.మరొక పంచాయతీలో నివాసం లేని వారికి కూడా కూలీలు పేరుతో బిల్లులు చేశారని ఆరోపణలు చేశారు.కొన్ని పంచాయతీల్లో కూడా ప్రీ మేజర్మెంట్ చేయకనే పేమెంట్ చేశారన్నారు.కానీ సాధారణంగా పేమెంట్ చేసేముందు ప్రీ మేజర్మెంట్ చేయాలి. ఏదేమైనా కోట మండలంలోని 21 పంచాయతీలో ఉపాధి హామీ పనుల్లో కొన్ని పంచాయితీలో తప్ప మిగతా పంచాయతీల్లో పనులు చేయకనే నిధులు స్వాహా చేసినట్లు డిఆర్ పి లు పీడీకి తెలిపారు.అయితే జిల్లా పీడి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీల్లో ఆరా తీయగా పనులు చేయకనే పేమెంట్ తీసుకోవడంతో దానికి బాధ్యులైన ఏ పి ఓ,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్, సీఈవోలు ద్వారా రికవరీ చేస్తామన్నారు. అదేవిధంగా టెక్నికల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఇద్దరిని సస్పెండ్ చేశామని తెలిపారు.వారం రోజుల్లో ఉపాధి కార్యాలయంలో ప్రక్షాళన చేసి చూపిస్తామని అందరి సమక్షంలో పీడి శ్రీనివాస ప్రసాద్ వ్యక్తపరిచారు.ప్రతి పంచాయతీలో కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అంతేకాకుండా ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు,సిబ్బందికి బాధ్యతాయుతంగా ఉద్యోగం చేయాలని లేదంటే ఎలాంటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఏపీడి వరప్రసాద్,పంచాయితీ రాజ్ ఏ ఈ కిరణ్, డిఆర్పీలు,ఏ పీ ఓ పూర్ణిమ,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పలు పంచాయితీల ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నగదు బహుమతి అందజేత





జీలుగుమిల్లి ఏప్రిల్ 15 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ మార్చి 2025 లో జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళాశాలలో ప్రథమ స్థానాలు పొందిన గెడ్డం పూజకు, గెడ్డం తులసి లను స్థానిక పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారు వారి క్యాంపు కార్యాలయంలో సత్కరించడం జరిగింది. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కళాశాలలో ప్రథమ సంవత్సరం ఊఇఅ గ్రూపులో 500 గాను 449 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన గెడ్డం పూజను మరియు ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కులకు 825 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిన గెడ్డం తులసి లను అభినందిస్తూ ఇరువురికి విడివిడిగా 10,000/- రూపాయల చొప్పున నగదు బహుమతి ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత చక్కగా చదివి తమ ప్రాంతానికి పేరు తీసుకురావాలని, ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ విద్యార్థులను ప్రోత్సహించినందుకు పోలవరం శాసనసభ్యులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బొరగం సతీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతి లేదు

**-సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**
**-తవ్వకాలు నిలుపుదల చేసిన జేఈ**
**-నిబంధనలను తప్పక పాటించాలి**



మంత్రాలయం ,ఏప్రిల్ 15, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని వగరూర్ గ్రామంలో ఉన్న శ్రీ గురు రాఘవేంద్ర చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని, నిబంధనలు పాటించాలని ఎవరికి అనుమతి ఇవ్వలేదని జేఈ పరమేష్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని కొంతమంది అక్రమంగా జెసిబి తో వగరూరు గురు రాఘవేంద్ర చెరువులో మట్టిని తవ్వెందుకు వచ్చారు. అక్రమంగా చెరువులో మట్టిని జెసిబి తో తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నారని గ్రామస్తులు మంత్రాలయం పోలీసులకు సమాచారం ఇచ్చారు.చెరువులో అనుమతి లేకుండా మట్టిని తరలించకూడదని పోలీసులు తెలపడంతో ఆపివేశారు. వెంటనే గురు రాఘవేంద్ర ప్రాజెక్టు జేఈ పరమేష్ కి గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఆయన చెరువు దగ్గరకు చేరుకుని చెరువులో మట్టిని తరలించాలంటే పై అధికారులు అనుమతి ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులోని మట్టని తరలించాలంటే కొన్ని నియమ నిబంధనలు ప్రకారం చాలానలు కట్టి మట్టిని తరలించవచ్చు అన్నారు.ఈ చెరువు ద్వారా 2200ఎకరాలకు సాగునీరు అందుతుందని చెరువు నుంచిరోడ్డుకు 300 మీటర్ల వరకు ఎలాంటి తవ్వకాలు జరపరాదని నిబంధనలు ఉన్నాయన్నారు. రోడ్డుకు దగ్గరలో మట్టిని తవ్వితే చెరువు కు ప్రమాదం ఉంటుందన్నారు.

# సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉండి నియోజకవర్గంలో రూ.3 కోట్లతో సీసీ కెమెరాలు ఏర్పాటు .. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు**








ఉండి ఏప్రిల్ 15(శ్రీచక్ర )ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, త్రాగునీరు వంటి మౌలిక వసతులతో పాటు సామాజిక భద్రత కూడా ఎంతో ముఖ్యమని దీనికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురాం కృష్ణంరాజు స్పష్టం చేశారు. మంగళవారం ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద పి 4 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గమంతా దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గానికి చెందిన అనేకమంది దాతలు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు నియోజకవర్గ అభివృద్ధికి విరాళాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వంద అడుగులకు ఒక సీసీ కెమెరా రావడం జరుగుతుందని అన్నారు. దీనివల్ల ప్రజలకు భద్రత మరింత పెరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక దాతలు అందించిన ప్రతి రూపాయి పారదర్శకంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఖర్చు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని ఇందుకోసం ప్రతి పాఠశాలలోనూ ఆధునిక విద్యను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అదేవిధంగా ఎస్ బి ఐ సహకారంతో ఆకివీడులో హై స్కూల్ ను అభివృద్ధి చేయడం, కెనరా బ్యాంక్ సహకారంతో ఆకివీడులోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో పార్కు, యోగ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేయడం ద్వారా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని మొట్ట మొదటిసారిగా ఉండి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు రావడం జరుగుతుందన్నారు. దీనివల్ల నియోజవర్గంలో నేరాలు తగ్గడమే కాక, మహిళలకు భద్రత పెరుగుతుందన్నారు.ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా భద్రత కోసం భారీ ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం విరాళాలు అందించిన దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా సూపర్ ఇంటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, సీఐ జగదీశ్వరరావు, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్, స్థానిక నాయకులు కొత్తపల్లి నాగరాజు, మోటుపల్లి ప్రసాద్, డాక్టర్ బిలాల్, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, ఎం డి మదిని, తోట పణి, బత్తుల శ్యామల, కిమిడి నాగరాజు, మోపిదేవి శ్రీను, గంధం ఉమా బొల్లా వెంకట్రావు, ఉన్నమట్ల సాంబశివరావు, వంశి, మోపిదేవి శ్రీను, పొత్తూరు వెంకటేశ్వరరాజు, భూపతి రాజు తిమ్మరాజు, దాట్ల బోసురాజు, నియోజకవర్గంలోని పోలీస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు అవినీతిపై విచారణ చేపట్టండి

**రామచంద్రపురం ఆర్డీవో అఖిల ఆదేశాలు - అధికారులు అవినీతి ఫిర్యాదుపై స్పందన**






రామచంద్రపురం, ఏప్రిల్ 15(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో సచివాలయం కార్యదర్శులు లంచాలు ఇవ్వకపోతే పనులు చేయడందని చేసిన ఫిర్యాదు మేరకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల స్పందించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ నాయుడు రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి లకు సమగ్ర విచారణ జరిపి నిబంధన మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన జి శ్రీను రామచంద్రపురం పట్టణ, రూరల్ లో కార్యదర్శులు అవినీతిపై రామచంద్రపురం ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు.విదినిర్వాహణలో కార్యదర్శులు ఏపని చేయాలన్నా లంచాలు తీసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు .ఖాళీ స్థలం, ఇంటికి , ఇంటి పన్ను పేరు మార్చడానికి, అడ్మిన్ సెక్రటరీలు 2 వేల నుండి 10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు . ఆ సొమ్ములు మాపై అదికారులకు ఇవ్వాలి అని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.హౌసింగ్ బోర్డు కాలనీ సచివాలయం అడ్మిన్ మాచరయ్య ఖాళీ స్థలంకి పన్ను వేయడానికి ఒకరి దగ్గర నుండి 8 వేలు రూపాయలు తీసుకున్నట్లు పేర్కొన్నారు .అలాగే ,బ్రాడీపేట సచివాలయం అడ్మిన్ సత్యశ్రీ పన్ను పేరు మార్చడానికి 4 వేలు డిమాండ్ చేస్తున్నట్లు, గంగుమళ్ళ వారి వీధి సచివాలయంలో ఇంటి పన్ను వేయడానికి 5వేలు రూపాయలు,రామకృష్ణ సెంటర్ సచివాలయంలో పన్ను మార్పుకు 6వేలు తీసుకున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు.ఇలా ప్రతీ సచివాలయాలలో అడ్మిన్ సెక్రెటరీలు లంచం లేకుండా పనులు చేయడం లేదని, వాళ్ళు అడిగినంత ఇవ్వకపోతే ప్లాన్ కాఫీ , ఇసి ఇవ్వకుండా, ఏవో కుంటిసాకులు చెప్పి దస్తావేజులో కొలతలకు, ఇక్కడి కొలతలకు సరిపోవడం లేదని. రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లి చెక్ చేయించుకోండి కాళ్లు అరిగేలా తిప్పడం జరుగుతుందన్నారు . అదేమిటి అని ఏమైనా అడిగినా చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరుగుతుందని, అయితే ఈవిషయంలో 5వ 3వ వార్డు సచివాలయం అడ్మిన్లు అయితే చాలా నిర్లక్ష్యం, దురుసుగా సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. వీళ్ళ చేతికి అడిగినంత ఇచ్చేస్తే మాత్రం ఎక్కడలేని మర్యాదగా, నెమ్మది సమాధానాలు చెబుతున్నారు.అడిగినంత ఇవ్వకపోతే కొంతమంది టాక్స్ ఎక్కువ వేస్తున్నారని పేర్కొన్నారు .రామచంద్రపురం మున్సిపాలిటీలోని సచివలయాలలో అడ్మిన్ సెక్రెటరీల పని తీరు ఇలా ఉందని వీరి కోసం ఎప్పుడు సచివాలయాకి వెళ్ళినా అక్కడ ఉండరని ఫోన్ చేస్తే కాల్ లిఫ్ట్ చేయరని అవినీతికి పాల్పడుతున్న ఇలాంటి కార్యదర్శులను సస్పెండ్ చేయాలని ఆర్డీవో కి ఇచ్చిన ఫిర్యాదులో శ్రీను పేర్కొన్నాడు. దీంతో ఆర్డీవో అఖిల స్పందించి ఆయా సచివాలయ కార్యదర్శులు పనితీరుపై విచారణ చేసి తగు చర్యలకు సిఫార్సు చేస్తూ ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఎంత పకడ్బందీగా ఆధారాలతో సహా శ్రీను చేసిన ఫిర్యాదుపై అధికారులు ఏరకంగా స్పందించి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

## చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు



మంత్రాలయం, ఏప్రిల్ 15(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని పరమాన్ దొడ్డి గ్రామంలో మారమ్మ గుడి హుండీ చోరీకి పాల్పడిన ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2వేలను రీ కవరీ చేసినట్లు మాధవరంఎస్సైవిజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 13వ తేది ఆదివారంరాత్రి పరమాన్ దొడ్డి గ్రామంలోని మారెమ్మ గుడి లో హుండీ దొంగతనం జరిగిన కేసులో సుంకేశ్వరి గ్రామ అడ్డు రోడ్ వద్ద పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం కు చెందిన చిన్న ఈరన్న, కౌతాళం మండలం ఉరుకుంద గ్రామానికి చెందిన జోగి లక్ష్మన్న అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఉండిలో దొంగతనం చేసిన రూ.2వేల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతిబింబంతో పిట్ట పోరాటం..!

కాజులూరు, ఏప్రిల్ 15(శ్రీచక్ర)ఒక పక్షి జాతికి చెందిన పిట్ట అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసి వేరొక పిట్ట అని భావించి అద్దాన్ని పొడుచుకుంటూ శతవిదాల పోరాటం చేసి ప్రయత్నించి ఎట్టకేలకు తుర్రుమని ఎగిరిపోయిన అదృశ్యం ఆశ్చర్యం తోపాటు అనందాన్ని కలిగించింది.సృష్టిలో మానవ జాతికి మాత్రమే తెలిసిన అత్యంత అరుదైన అవకాశం వినడం ,మాట్లాడడం , వంటివి ఉన్నప్పటికీ నేటి సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి ఆశాజీవిగా బ్రతకడం మరిచిపోయి అవకాశవాదంతో జీవించేందుకు పోటీపడుతున్నారు. నిత్యజీవితంలో అప్పుడప్పుడు ఇలాంటి దృశ్యాలు కంటబడితే మనిషి జీవితంలో కూడా ఎంతోకొంత మేర నూతన ఆలోచనలు రేకెత్తించి తమ తమ బాధ్యతలు గుర్తించి తమ కర్తవ్యాన్ని సక్రమంగా అమలు చేయడం మొదలు పెట్టేందుకు ఉపక్రమించేందుకు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు.





# సజ్జల హవానేనా...

విజయవాడ, ఏప్రిల్ 15, వైసీపీ అధినేత జగన్ అధికారాన్ని కోల్పోయినా ఆయనలో మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తుంది. ఎంత మంది పార్టీ నేతలు వెళ్లింది కారణాలు ఎవరని చెప్పిందీ అందరికీ తెలుసు. అందరి వేళ్లూ చూపించిన వారినే అందలం ఎక్కించుకుంటుంటే ఇక జగన్ వైఖరిలో ఏం మార్పు వచ్చినట్లు? సీట్ల కేటాయింపుల దగ్గర నుంచి ముఖ్యమైన నిర్ణయాల వరకూ.. ఐదేళ్లలో అన్ని శాఖలపై పెత్తనం వెలగబెట్టిన సజ్జల రామకృష్ణారెడ్డికి మరోసారి జగన్ కీలక పదవి కట్టబెట్టడం పార్టీలోనే చర్చనీయాంశమైంది. సజ్జల రామకృష్ణారెడ్డిని పీఏసీ కన్వీనర్ గా నియమించడం జగన్ చేసిన అతి పెద్ద తప్పు అంటూ ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టులు కనపడుతున్నాయి.. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు వివాదాలకు నిలయంగా మారింది. నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తే అది రాజకీయ విమర్శలు అని సరిపెట్టుకోవచ్చు. కానీ పార్టీని వీడి వెళ్లిపోతున్న నేతలందరూ సజ్జల వైపు చూపుతున్నారు. చివరకు జగన్ కు కష్టకాలంలో అండగా ఉండి ఆయనతో పాటు జైలుకు వెళ్లి పదహారు నెలలు గడిపి వచ్చిన విజయసాయిరెడ్డి కూడా కోటరీ అంటూ పరోక్షంగా సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపారు. అంటే ఆయనపై పార్టీలో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ నుంచి వెళ్లి పోయేవారు సజ్జల ను కార్నర్ చేస్తున్నారని జగన్ భావిస్తే అంతకంటే మించిన కామెడీ మరొకటి ఉండదు. ఎందుకంటే జగన్ కు తెలియకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అనేక పనులు ఐదేళ్లలో చక్కపెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యమైన పదవుల నియామకం నుంచి పార్టీ ఇన్ ఛార్జుల మార్పు వరకూ అంతా సజ్జల చెప్పినట్లే జరిగిందంటారు. జగన్ వద్దకు కనీసం వెళ్లేందుకు కూడా సజ్జల అంగీకరించేవారు కాదు. అంతా తన వద్దనే సర్దుబాటు చేసి మంత్రులను, ఎమ్మెల్యేలను పంపేవారు. జగన్ తనకు చెప్పారంటూ నేతలకు చెబుతుండటంతో అది నిజమేనని నమ్మిన నేతలు మౌనంగానే వెనక్కు వెళ్లిపోయేవారు. అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు జగన్ దృష్టికి తీసుకెళ్లకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారన్న విమర్శలు కూడా ఫ్యాన్ పార్టీలో వినిపించాయి.అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి గత ఎనిమిది నెలలుగా కొంత దూరంగా ఉంటున్నారు. అయితే జగన్ కూడా ఆయనను దూరం పెట్టారులే అని అందరూ అనుకున్నారు. కానీ పీఏసీ కమిటీ కన్వీనర్ గా నియమించడంతో జగన్ వద్ద సజ్జల రామకృష్ణారెడ్డి హవా ఏమాత్రం తగ్గలేదన్నది మరోసారి స్పష్టమయింది. సజ్జల వల్ల పార్టీకి ప్రయోజనం లేకపోగా, నష్టమేనని అందరూ చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం మొండిగా వ్యవహరించడం పట్ల వైసీపీ సీనియర్ నేతలు సయితం ఒకింత ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో ఉన్న పరిస్థితులు వైసీపీలో ఏం మారలేదనడానికి సజ్జల రామకృష్ణారెడ్డి నియామకమే నిదర్శనమని అంటున్నారు. మరి సజ్జల వల్ల ఉపయోగం జగన్ కు మాత్రమే తెలుసా? ఆయన వైఖరిలో మార్పు రాదన్నది ఈ నియామకంతో వెల్లడయింది.మండిపడుతున్న సీనియర్లునమ్మకం.. ఈ మాట ఎంత దూరమైనా తీసుకెళ్తుంది. నమ్మకం ఉండాలి తప్ప.. అదే నమ్మకాన్ని గుడ్డిగా ఫాలో కాకూడదు. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తోంది అదే. ఏకంగా పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో పెట్టేశారు. తాను పార్టీ అధినేతగా కొనసాగుతుండగా.. పార్టీలో అత్యంత విలువైన రాజకీయ వేదికగా ఉన్న పొలిటికల్ అడ్వైజరీ కమిటీకి సజ్జల వారిని చైర్మన్ చేశారు. అంటే తన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని అంటూ సంకేతాలు ఇచ్చారు. అయితే సజ్జల వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందన్నది మెజారిటీ నేతల అభిప్రాయం. కానీ జగన్మోహన్ రెడ్డి దానిని విశ్వసించలేదు. సజ్జల రామకృష్ణారెడ్డి పై నమ్మకం పెట్టుకొని ఏకంగా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు.సజ్జల రామకృష్ణారెడ్డి ఎక్కడో సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ గా ఉండేవారు. అటువంటి వ్యక్తిని తెచ్చి పార్టీ కార్యక్రమాలను అప్పగించారు. పార్టీ అధికారంలోకి రావడంతో ప్రభుత్వంలోనూ కీలక బాధ్యతలు కట్టబెట్టారు. చివరకు పార్టీలో కూడా విశేష హక్కులు కల్పించారు. కానీ జగన్మోహన్ రెడ్డి తో నడిచిన నేతలకు ఇది మింగుడు పడని విషయం. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్లు సజ్జల విషయంలో భిన్నభిప్రాయాలతో ఉన్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేని సజ్జలను తమపై రుద్దడాన్ని ఎక్కువమంది వ్యతిరేకిస్తున్నారు. గత ఐదేళ్ల వైసిపి అధికారంలో ఉండేటప్పుడు ఏ నిర్ణయం అయినా చెల్లి పోయింది. కానీ ఇప్పుడు సజ్జలను తమపై వేయడం ఏమిటన్న అభిప్రాయం సీనియర్లలో ఉంది.తెలుగుదేశం పార్టీకి పోలిట్ బ్యూరో ఉంది. దానిలో దాదాపు 30 మంది వరకు సభ్యులు ఉన్నారు. దానికి అధ్యక్ష పదవి అంటూ లేదు. పార్టీ అధినేత చంద్రబాబు.. పొలిట్ బ్యూరో సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆయన మార్గదర్శకంలోనే అత్యున్నత సమావేశంలో రాజకీయ నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ లో అందుకు భిన్నం జరుగుతోంది. ఏకంగా ఆ కమిటీ అధ్యక్ష బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించారు జగన్. ఇది ఎంత మాత్రం వైసీపీ సీనియర్లకు రుచించడం లేదు. సజ్జల తీరు వల్లే పార్టీ ఓడిపోయింది అన్నది ఎక్కువమంది అభిప్రాయం. అటువంటి వారంతా ఇప్పుడు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం పై పెత్తనం చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఆయన కుమారుడు భార్గవరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని చూసేవారు. ఈ ఇద్దరు తండ్రి కుమారులు ఆర్థికంగా బలపడ్డారు. కానీ పార్టీకి మైనస్ చేశారు అన్నది సీనియర్ నేతల అభిప్రాయం. అందుకే సీనియర్లు సజ్జల తాజా నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఎవరి తీరుతో ఓటమి చెందామో.. అటువంటి వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సజ్జల నియామకం వివాదానికి దారి తీసినట్టు ఉంది.

# ఏపీకి వచ్చేస్తున్న ఫ్రీ బస్సులు




విజయవాడ, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు కనపడుతుంది. ఆర్టీసీపై భారం పడకుండా ఎలక్ట్రికల్ త్తు బస్సులను రాష్ట్ర ప్రభుత్వం రెడీ చేస్తుంది. అయితే ఈ పథకం త్వరలోనే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలసింది. అందుకోసమే అంతా సిద్ధం చేసిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయాలని నిర్ణయించి ఈ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మొదటి దశలో కొన్ని బస్సులను కొనుగోలు చేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన నగరాలకు, పట్టణాలకు పంపుతూనిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పథకం పై వివిధ రాష్ట్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఆర్టీసీపై భారం పడకుండా ఉండేందుకు కొన్నిముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో స్పష్టమైన ఇచ్చిన హామీ అమలు చేయకపోతే మహిళల్లో వ్యతిరేకత వస్తుందని భావించిన ప్రభుత్వం త్వరలోనే ఈ పథకాన్ని అమలుచేయాలని భావిస్తూ ఎలక్ట్రికల్ బస్సులను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల ఉచిత ప్రయాణం పెద్దగా ఖర్చు లేకుండానే, భారం ఆర్టీసీపైనా, ప్రభుత్వంపైన పడకుండానే నామమాత్రంగా వ్యయంఅవుతుందని ప్రభుత్వం అంచనాలు వేస్తుంది. నగరాలకు కేటాయించి... అందులోనూ కొన్ని నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు భిన్నంగా తీసుకుంది. ఉచిత బస్సు ప్రయాణం జిల్లాల వరకే పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎక్కువగా సిటీ బస్సుల్లో ఎక్కువ మంది ఉచితంగా నిత్యం తిరిగే అవకాశముం దని భావించిన ప్రభుత్వం మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తుంది. ఇందులో వంద బస్సులు విశాఖపట్నానికి కేటాయించారు. మరో వంద బస్సులు విజయఎ కు ఇచ్చారు. గుంటూరుకు వంద, నెల్లూరుకు వంద, కర్నూలుకు యాభై బస్సులతో పాటు కాకినాడ, రాజమండ్రి, కడప మరియు అనంతపురం డిపోలకు 50 బస్సులు కేటాయించనున్నారు. తిరుపతితో పాటుమంగళగిరి . ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లు సంబంధిత డిపోలలో ఏర్పాటు చేయనున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నచో?ట ఈ బస్సుల కేటాయింపు చేస్తూ భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది

# లిక్కర్ స్కాంలో రహస్యంగా విచారణ

నెల్లూరు, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం సిట్ బృందాలు గాలింపు ప్రారంభించాయి. హైదరాబాద్‌లో అరెటా హాస్పిటల్‌తో పాటు మరికొన్ని చోట్ల సిట్ బృందాలు సోదాలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో రాజ్ కసిరెడ్డి ఇల్లు, ఆఫీసుల్లోనూ సోదాలు చేస్తున్నారు. దాడుల్లో పాల్గొంటున్న సుమారు 10 నుంచి 15 సిట్ బృందాలు పాల్గొంటున్నాయి. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి లిక్కర్ స్కాంపై సిట్ విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఆయన ముందస్తు బెయిల్ విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించినా విచారణకు హాజరు కావడం లేదు. ఏపీ మద్యం స్కాంలో సైలెంట్‌గా సీఐడీ సిట్ తన తాను పని చేసుకుపోతోంది. కీలక పాత్రధారులకు నోటీసులు జారీ చేస్తోంది. వారంతా కోర్టుకు వెళు_న్నారు. కానీ హైకోర్టులో మాత్రం సానుకూల ఫలితం రావడం లేదు. ఏపీ లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. రాజ్ కసిరెడ్డిపై సీఐడీ ఎప్పుడో దృష్టి పెట్టింది. నోటీసులు జారీ చేసింది. ఆయన నోటీసులను తాజాగా హైకోర్టులో సవాల్ చేశారు. తనపై దూకుడైన చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసి ఆయన పిటిషన్ డిస్మిస్ చేసింది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి జగన్ ఐటీ సలహాదారుగా నియమించారు. ఏపీ లిక్కర్ స్కాంపై సీఐడీ చాలా లోతుగా దర్యాప్తు చేసింది. చాలా విషయాలు వెలుగులోకి తెచ్చిందని చెబుతున్నారు. ఏపీబీసీఎల్ మాజీ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మొత్తం వ్యవహారాలపై రోజుల తరబడి స్టేట్ మెంట్ ఇచ్చారు. న్యాయమూర్తి ముందు కూడా వాంగ్మూలం ఇచ్చారు. దీంతో ఈ స్కాంలో కీలకంగా ఉన్న వారి గుట్టు అంతా బయటపడుతోందని చెబుతున్నరా?. అయితే ఆయన సుప్రీంకోర్టు నుంచి రిలీఫ్ తెచ్చుకున్నారు. వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి . వైసీపీ గెలవగానే ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. మద్యనిషేధం పేరిట దుకాణాలు తగ్గిస్తామని చెప్పి ఈ నిర్ణయం తీసుకున్నారు. అనూహ్యంగా బయట దొరికే బ్రాండ్ల మద్యం మొత్తం ఏపీలో బ్యాన్ చేశారు. కేవలం కొన్ని కంపెనీలు.. అది కూడా ఏపీ లోనే మద్యం అమ్మే కంపెనీలకే ఆర్డర్లు ఇచ్చారు. అవన్నీ వైసీపీ నేతలవన్న ఆరోపణలు ఉన్నాయి.

# వక్ఫ్ బోర్డుపై సుప్రీంకు వైసీపీ... తప్పు పట్టిన బీజేపీ

విశాఖపట్టణం, ఏప్రిల్ 15, వక్ఫ్ బోర్డు చట్టం విషయంలో వైఎస్ఆర్‌సీపీ వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. నాడు అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్ అంతటా వక్ఫ్ భూములు లూటీ అయినప్పుడు కళ్లుమూసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ముస్లింల రక్షకుల్లా నటిస్తోందని విమర్శించారు. వైఎస్ఆర్‌సీపీ వక్ఫ్ చట్టాన్ని రక్షించడానికి కాదు ? వారి పాలనలో వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసిన నేరస్తులను కాపాడడానికే నేడు సుప్రీంకోర్టులో సవాల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనారిటీలంటే నిజమైన ప్రేమ కాదు , వారిని ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారన్నారు. ఇప్పుడేమో కోర్టులను కూడా వాడుకుని తమ పాపాల్ని కడిగేసుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఇది అసహ్యకరమైన రాజకీయ నాటకమని విష్ణు విమర్శించారు. వక్ఫ్ బిల్లును చట్టంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో వైఎస్ఆర్‌సీపీ పిటిషన్ వేసింది. ముస్లిం సమాజం ఆందోళనలను పరిష్కరించడంలో వైఫల్యం, రాజ్యాంగ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని వైఎస్ఆర్‌సీపీ తెలిపింది. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 13, 14, 25 , 26 లను ఉల్లంఘిస్తుందని పిటిషన్‌లో పేర్కొంది. . ప్రాథమిక హక్కులు, చట్టం ముందు సమానత్వం, మత స్వేచ్ఛ , మతపరమైన వర్గాలు తమ సొంత వ్యవహారాలను నిర్వహించడానికి స్వయంప్రతిపత్తిని రాజ్యాంగం హామీ ఇచ్చిందన్నారు. సెక్షన్ 9 , 14 కింద ముస్లిమేతర సభ్యులను చేర్చడం వక్ఫ్ సంస్థల అంతర్గత పనితీరులో జోక్యంగా పరిగణించాలని.. ఈ నిబంధన బోర్డుల మతపరమైన లక్షణాన్ని, పరిపాలనా స్వచ్ఛను దెబ్బతీస్తుందని వైసీపీ తన పిటిషన్ లో పేర్కొంది. వక్ఫ్ చట్టం–2025 సవరణ బిల్లుపై సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంస్థలు, ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం ఆస్తుల సేకరణకు వ్యతిరేకమని వాదిస్తూ పిటిషన్ వేశాయి. అసదుద్దీన్ ఓవైసీ, తృణమూల్ కాంగ్రెస్ తో పాటు తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్ కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ప్రధానంగా వక్ఫ్ చట్టంలోని సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తాయని, వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై ప్రభావం చూపుతాయని వాదిస్తూ దాఖలు చేశారు. నిజానికి వక్ఫ్ చట్టాన్ని పార్లమెంట్ లో వైఎస్ఆర్‌సీపీ వ్యతిరేకించింది. లోక్ సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేశారన్న ప్రచారం జరుగుతోంది. తాము బిల్లును వ్యతిరేకిస్తామని రాజ్యసభలో వైసీపీ పక్ష నేత సుబ్బారెడ్డి ప్రకటించారు. కానీ విపక్ష సభ్యులు .. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన వారి ఓట్లు చూస్తే సరిపోలలేదు. మూడు ఓట్లు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎక్కువగా వచ్చాయి. అదే సమయంలో వ్యతిరేకించిన వారి ఓట్లు తక్కువగా వచ్చాయి. వైసీపీ సభ్యుల్లో ఒకరైన గుజరాత్ కు చెందిన పరిమళ్ నత్వానీ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని అంటున్నారు. ఆయన ఒక్కరే కాదని.. మరో ఇద్దరు, ముగ్గురు కూడా బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారని అంటున్నారు. విప్ జారీ చేశామని వైఎస్ఆర్‌సీపీ అంటున్నా.. ఓటింగ్ అయిపోయిన తర్వాత జారీ చేశారని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే తాము బిల్లును సమర్థించడం లేదని నిరూపించుకునేందుకు వైసీపీ కోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేసినట్లుగా భావిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభలో..రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకించింది. కానీ రాజ్యసభ ఓటింగ్ సమయంలో కొంత మంది వైసీపీ సభ్యులు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటేశారన్న ప్రచారం జరిగింది. అయితే తాము విప్ జారీ చేశామని వైసీపీ తెలిపింది. పలు పార్టీలు, వ్యక్తులు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయగా వారితో పాటు వైసీపీ కూడా దాఖలు చేసింది.

# భర్తే...యముడు...


## ఇంట్లో చెప్పకుండా రెండేళ్లు మేనేజ్

విశాఖపట్టణం, ఏప్రిల్ 156, వారిద్దరి కులాలు వేరు.. మనసులు కలిశాయి.. పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. పెళ్లి జరిగి రెండేళ్లు అయ్యింది. ఈ విషయాన్ని భర్త తల్లిదండ్రులకు చెప్పకుండా మేనేజ్ చేశాడు. భార్య గర్భవతి అయ్యింది. రేపో మాపో పండంటి బిడ్డకు జన్మ ఇవ్వనుంది. అంతలో కట్టుకున్న భార్యని ఆ లోకం నుంచి పంపించేశాడు భర్త. సంచలన రేపిన ఈ ఘటన విశాఖ సిటీలో చోటు చేసుకుంది. పోలీసులు చెప్పిన కథనం ప్రకారం.. దువ్వాడకు చెందిన జ్ఞానేశ్వర్, సిటీలోని ఓ ప్రాంతానికి చెందిన అనూషను ప్రేమించాడు. అనూష తల్లికి చూపు మందగించింది. నాలుగేళ్ల కిందట తండ్రి చనిపోయాడు. ఆ ఇంటికి ఆమె పెద్ద దిక్కు అయ్యింది. మూడేళ్ల కిందట జ్ఞానేశ్వర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే వీరిద్దరు కులాలు వేరు వేర్వేరుజ్ఞానేశ్వర్ రెండు ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు నడుపుతున్నాడు. డబ్బులకు కొదవలేదు. పెళ్లి జరిగి మూడేళ్లు గడిచినా భార్యను తల్లిదండ్రులకు పరిచయం చేయలేదు జ్ఞానేశ్వర్. పెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పకుండా సిటీలో ఉద్యోగం చేస్తున్నానని వారిని నమ్మించాడు. అత్తమామల వద్దకు వెళ్దామని భార్య ఎప్పుడు అడిగినా రకరకాల కారణాలు చెప్పి తప్పించుకునేవాడు.భార్య అనూష గర్భవతి అయ్యింది. ప్రస్తుతం ఎనిమిదో నెల. వచ్చేవారంలో ఆమెకి డెలివరీ డేట్ ఇచ్చారు డాక్టర్లు. ఇప్పుడున్న సమయంలో భార్య డెలివరీ అయితే తల్లిదండ్రులతో లేనిపోని సమస్యలు వస్తాయని భావించాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో భార్యని ఏదోవిధంగా చంపేయడమే బెటరని నిర్ణయానికి వచ్చాడు.భార్యను వదిలించుకునేందుకు రకరకాల స్కెచ్‌లు వేశాడు. తనకు క్యాన్సర్ వచ్చిందని ఒకసారి, విడాకులు తీసుకుని వేరే పెళ్లి చేసుకోవాలని భార్యను కన్విస్ చేసే ప్రయత్నం చేసేవాడు. అందుకు భార్య ససేమిరా చెప్పింది. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవి.గర్భిణిగా ఉన్న అనూషకు నెలలు నిండాయి. సోమవారం ఆమెని ఆసుపత్రిలో చేరాల్సి ఉంది. అక్కడే తన స్కెచ్‌ని పక్కాగా అమలు చేశాడు జ్ఞానేశ్వర్. ఆసుపత్రికి తోడు తీసుకెళ్లేందుకు అమ్మమ్మను రెండు రోజుల కిందట ఇంటికి పిలిచాడు. ఆదివారం రాత్రి భార్యాభర్తలు కలిసి నిద్రపోయాడు. ఇదే సరైన సమయమని భావించాడు భర్త.సోమవారం వేకువజామున నిద్రలో ఉన్న భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. తెల్లారిపోయింది.. మనుమరాలు నుంచి కనీసం ఉలుకు పలుకు లేదు. దీంతో వాళ్ల అమ్మమ్మ కంగారుపడి జ్ఞానేశ్వర్‌ను పిలిచింది. పైకి ఏమీ తెలియనట్టు స్థానికులతో కలిసి భార్యను కేజీహెచ్‌కు తరలించాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.దీనిపై స్థానికుల్లో అనుమానాలు మొదలయ్యాయి. చివరకు ఈ వ్యవహారం " తీసుకుని విచారించారు పీఎం పాలెం పోలీసులు. దీంతో అసలు విషయం బయటపడింది. ప్రేమ పేరుతో అనూషను నమ్మించి మోసం చేశానని తెలిపాడు. ఆమెని వదిలించుకునే ప్రయత్నంలో హత్య చేసినట్టు అంగీకరించాడు.

# రాజధానిలోని అనంతవరంలో

## మంత్రి నారాయణ పర్యటన

అమరావతిమంత్రి నారాయణ రాజధానిలోని అనంతవరంలో పర్యటించారు. అమరావతి నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ కోసం కొండలను మంత్రి, సీఆర్డీయే, మైనింగ్ శాఖల అధికారులు పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకంతో రాజధాని పనుల ప్రారంభానికి ఆటంకాలు వచ్చాయి. న్యాయపరమైన సమస్యలు అధిగమించేందుకు 8 నెలలు పట్టింది. 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. అమరావతి పనులకు అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించింది. గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారు...అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారు. ఇక్కడ భూమిని కూడా ఏదోక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నాం. రాజధాని లో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కట్టాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడ లను కలిపి మెగాసిటీ గా చేయాలనేది లక్ష్యం. ఎయిర్పోర్ట్ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం. ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే 30 వేల ఎకరాలు అవసరం. భూసేకరణ చేస్తే రిజిస్ట్రేషన్ ధర పై రెండున్నర రెట్లు మాత్రవే వస్తుంది. భూసేకరణ ద్వారా తీసుకుంటే రైతులు నష్టపోతారని...సమీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే లు కోరారు. ఇంకా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం. రాజధానిలో 92 పనులను 64,912 కోట్లతో చేస్తున్నామని అన్నారు.



స్పోర్ట్స్ న్యూస్

# నాకు ఎందుకు ఈ అవార్డ్.. ఇది అతనిది: ధోనీ

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీ మరోసారి తన మంచి మనసును చాటుకున్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్ల కష్టానికి క్రెడిట్ ఇవ్వడంలో ఎప్పుడూ ముందుండే ధోనీ.. తాజాగా ఆ విషయాన్ని రుజువు చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో సోమవారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వరుసగా ఐదు పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది.ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ధోనీ(11 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెన్నైకి విజయాన్నందించాడు. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో తనదైన హిట్టింగ్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అతనికి దక్కింది. అయితే ఈ అవార్డ్ తనకు ఎందుకు ఇస్తున్నారని, నూర్ అహ్మద్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, ఇది అతనికి దక్కాల్సిందని పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో అభిప్రాయపడ్డాడు. హోస్ట్ మురళీ కార్తీక్.. 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ గెలవడం ఎలా అనిపిస్తుందని ప్రశ్నించగా.. ధోనీ భిన్నంగా స్పందించాడు.ఖఃఖా లబ ఊఐ: కొంపముంచిన ధోనీ.. గెలిచే మ్యాచ్‌లో ఓడిన చెన్నై సూపర్ కింగ్స్!"ఖఃఖా లబ ఊఐ: కొంపముంచిన ధోనీ.. గెలిచే మ్యాచ్‌లో ఓడిన చెన్నై సూపర్ కింగ్స్!""నాకు ఎందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ ఇస్తున్నారా? అని ఆలోచిస్తున్నాను. ఈ అవార్డ్ కోసం ఇతర వ్యక్తులు ఉన్నారు. నా కంటే నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ ఇద్దరూ మిడిల్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేశారు.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన నూర్ అహ్మద్ ఒక్క వికెట్ తీయకపోయినా 13 పరుగులే ఇచ్చాడు. మరోవైపు జడేజా మూడు ఓవర్లలో 24 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసింది. రిషభ్ పంత్(49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా(2/24), మతీష పతీరణ(2/45) రెండేసి వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్ చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ 19.3 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసి గెలుపొందింది. ధోనీ(11 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26 నాటౌట్)తో పాటు శివమ్ దూబే(37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43 నాటౌట్), రచిన్ రవీంద్ర(22 బంతుల్లో 5 ఫోర్లతో 37), అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్(19 బంతుల్లో 6 ఫోర్లతో 27) రాణించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో రవి బిష్ణోయ్(2/18) రెండు వికెట్లు తీయగా.. దిగ్వేష్ రతి, ఆవేశ్ ఖాన్, ఎయిడెన్ మార్క్‌రమ్ తలో వికెట్ తీసారు. సీఎస్‌కే ఓటమి ఖాయమనుకున్న పరిస్థితుల్లో ధోనీ దూకుడుగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.



# బంగ్లాదేశ్‌లో భారత పర్యటన ఖరారు.. పూర్తి షెడ్యూల్ ఇదే..!

ఎఔఆ లబ ఃంఔ: ఈ ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వైట్ బాల్ సిరీస్‌ను బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. ఇరు దేశాల మధ్య ఈ సిరీస్ ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానుంది. ఈ ఏడాది ఆగస్టులో భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో టీమిండియా మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. మీర్పూర్, చిట్టగాంగ్ వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పర్యటన ఆగస్టు 17న ప్రారంభమై ఆగస్టు 31న ముగుస్తుంది. ఈ పర్యటన ఆగస్టు 17, 20, 23 తేదీల్లో వన్డే సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఆగస్టు 26, 29, 31 తేదీల్లో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరుగుతాయి.ప్రస్తుతం భారత క్రికెటర్లంతా ఐపీఎస్ 2025తో చాలా బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఏపీఎల్ మే 25న ముగియనుండగా.. అనంతరం భారత జట్టు ఇంగ్లాండ్ లో పర్యటించనుంది. జూన్, జులై, ఆగస్టు నెలల్లో ఇంగ్లాండ్ తో భారత్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత్ భారత్ బంగ్లాదేశ్ లో పర్యటించనుంది.

# ఇంగ్లండ్ లో భారత్ షెడ్యూల్ ఇలా..

తొలి టెస్టు- జూన్ 20-24రెండో టెస్టు -జులై 2-6మూడో టెస్టు -జులై 10-14నాలుగో టెస్టు -జులై 23-27ఐదో టెస్టు -జులై 31-ఆగస్టు 4భారత్ బంగ్లాదేశ్ పర్యటన అనంతరం సెప్టెంబర్ నెలలో ఖాళీగా ఉండి అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్ తో స్వదేశంలో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. అనంతరం నవంబర్-డిసెంబర్ లో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.వెస్టిండీస్ సిరీస్ షెడ్యూల్ ఇలా..తొలి టెస్టు-అక్టోబర్ 2-6 (అహ్మదాబాద్)రెండో టెస్టు - అక్టోబర్ 10-14(కోల్‌కతా)భారత్ లో దక్షిణాఫ్రికా పర్యటన షెడ్యూల్ ఇలా..తొలి టెస్టు-నవంబర్ 14-18(ఢిల్లీ)రెండో టెస్టు -నవంబర్ 22-26(గౌహతి)సౌతాఫ్రికాతో వన్డేలు ఇలా..తొలి వన్డే -నవంబర్ 30(రాంచీ)రెండో వన్డే-డిసెంబర్ 3(రాయ్ పూర్)మూడో వన్డే -డిసెంబర్ 6(వైజాగ్)సౌతాఫ్రికాతో టీ20 మ్యాచ్ లు ఇలా..తొలి టీ20-డిసెంబర్ 9(కటక్)రెండో టీ20 -డిసెంబర్ 11(చండీగఢ్)మూడో టీ20 -డిసెంబర్ 14 (ధర్మశాల)నాలుగో టీ20 -డిసెంబర్ 17(లక్నో)ఐదో టీ20 -డిసెంబర్ 19(అహ్మదాబాద్)



# ఐపీఎల్ 2025లో టాప్-5 ఫాస్టెస్ట్ బౌలర్లు వీరే..

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను బ్యాట్స్‌మెన్ టోర్నమెంట్ అని పిలుస్తారు. కానీ వాస్తవానికి జట్టును ఛాంపియన్‌గా చేసేది బౌలర్లే. ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్లు వికెట్లు తీయడానికి అదనపు ప్రయత్నాలు చేయడమే కాకుండా.. బ్యాటర్ల ప్రకారం ఒక ప్రణాళికను కూడా సిద్ధంగా ఉంచుకోవాలి. బ్యాటర్లను ఆశ్చర్యపరచడానికి, ఇబ్బంది పెట్టడానికి , ఔట్ చేయడానికి బౌలర్లు వేగాన్ని ఉపయోగిస్తారు. కొన్ని సార్లు స్వింగ్ తో బ్యాటర్ ను ఆశ్చర్యపరచడానికి ప్రయత్నిస్తాడు. ప్రతి సీజన్‌లో ఐపీఎల్‌లో ఎవరో ఒక స్పీడ్‌స్టర్ ఉద్భవిస్తాడు. ఈ ఐపీఎల్ సీజన్ లో టాప్-5 ఫాస్టెస్ట్ బౌలర్లు ఎవరో తెలుసుకుందాం.గత కొన్ని సీజన్ల మాదిరిగానే ఈ సారి కూడా ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన బంతిని బౌలింగ్ చేసిన రికార్డు లాకీ ఫెర్గూసన్ పేరిట ఉంది. పంజాబ్ జట్టు తరపున ఈ బౌలర్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 153.2 కేఎంపీహెచ్ వేగంతో బంతిని వేశాడు. ఈ మ్యాచ్ ఏప్రిల్ 1న జరిగింది.రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన జోఫ్రా ఆర్చర్ రెండో స్థానంలో ఉన్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో జోఫ్రా ఆర్చర్ 152 కిలోమీటర్ల వేగంతో బంతిని వేశాడు. ఈ మ్యాచ్ ఏప్రిల్ 9న జరిగింది. అంతకు ముందు ఏప్రిల్ 5న పంజాబ్‌పై గంటకు 151.కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు.దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ పేరు కూడా జాబితాలో ఉంది. గుజరాత్ తరపున రబాడ అహ్మదాబాద్‌లో పంజాబ్‌తో జరిగిన మ్యాచ్ లో గంటకు 151.6 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ మార్చి 25న జరిగింది. అయితే ప్రస్తుతం కగిసో రబాడ వ్యక్తిగత కారణాల వల్ల ఇంటికి తిరిగి వచ్చాడు.ఈ జాబితాలో నాలుగో పేరు భారత పేసర్ మహ్మద్ సిరాజ్. మియాన్ మ్యాజిక్ గా ప్రసిద్ధి చెందిన సిరాజ్.. ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ తరపున 149.6 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో మహ్మద్ సిరాజ్ రోహిత్ శర్మను కూడా ఔట్ చేశాడు. ఈ మ్యాచ్ మార్చి 29న జరిగింది.మతిషా పతిరానా:149.6ఈ జాబితాలో ఐదో బౌలర్ చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్న మతిషా పతిరానా. ఆ జట్టు స్లింగ్ యాక్షన్ బౌలర్ మతిషా పతిరానా పంజాబ్‌పై సిరాజ్ 149.6 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న జరిగింది.






# వినోద్ కాంబ్లికి ప్రతి నెలా 30 వేలు.. సాయం చేసిన సునీల్ గవాస్కర్




ముంబై : టీమిండియా మాజీ బ్యాటర్ వినోద్ కాంబ్లీ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ మధ్యనే అతను ముంబైలోని ఆకృతి ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వినోద్ కాంబ్లీ ఇండియా తరపున 104 వన్డేలు, 17 టెస్టులు ఆడాడు. ఇటీవల తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అతన్ని ఆదుకునేందుకు కొందరు క్రికెటర్లు ముందుకు వచ్చారు. ఆస్పత్రిలో చేరిన సమయంలో క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అతని బిల్లులు కట్టాడు. అతని ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన సునీల్ గవాస్కర్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.మూత్రకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వినోద్ కాంబ్లీకి ఆర్థిక సాయం చేసేందుకు గవాస్కర్‌కు చెందిన సంస్థ నిర్ణయించింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంబ్లీని హెల్ప్ చేసేందుకు గవాస్కర్ ప్రామిస్ చేశాడు. దాని ప్రకారం గవాస్కర్‌కు చెందిన చాంప్స్ ఫౌండేషన్ .. కాంబ్లీకి ప్రతి నెల 30 వేలు ఇవ్వనున్నది. దీనికి తోడు ప్రతి ఏడాది 30వేలు వైద్య చికిత్స కోసం వెచ్చించనున్నారు. ఇటీవల వాంఖడే స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రంలో కాంబ్లీని గవాస్కర్ కలిసిన విషయం తెలిసిందే.కాంబ్లీ భార్య ఆండ్రియా హెవిట్ ఓ దశలో అతనికి విడాకులు ఇవ్వాలనుకున్నది. 2023లో విడాకులు ఫైల్ చేసింది కూడా. కానీ ఆ నిర్ణయాన్ని ఆమె వెనక్కి తీసుకున్నది. కాంబ్లీ ఆరోగ్యం సరిగా లేని కారణంగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు జర్నలిస్టు సూర్యాంశీ పాండేతో జరిగిన ఇంటర్వ్యూలో ఆమె పేర్కొన్నారు.

# శ్రేయాస్ అయ్యర్‌కు.. ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు




ముంబై: మార్చి 2025 ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును ఇండియన్ స్టయిలిష్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్ర నుంచి పోటీ వచ్చినా.. ఆ రేసులో అయ్యర్ టాప్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియన్ బ్యాటర్ అత్యధికంగా 243 రన్స్ స్కోర్ చేశాడు. భారత జట్టు గెలుపుతో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే వరుసగా ఇద్దరు ఇండియన్లకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి నెలలో శుభమన్ గిల్ .. ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు వశం చేసుకున్నాడుమిడల్ ఆర్డర్‌లో అయ్యర్ ఇటీవల కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అద్భుతమైన స్ట్రోక్ ప్లే ప్రదర్శించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. జట్టు ట్రోఫీ గెలవడంతో కీలకంగా వ్యవహించాడు. మార్చి నెలకు ఐసీసీ అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అయ్యర్ తెలిపాడు. ఈ గౌరవం తనకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలోనే ఆ అవార్డు రావడంతో నిజంగా ఆ జ్ఞాపకాలను మరిచిపోలేమన్నారు.మార్చిలో ఆడిన మూడు వన్డేల్లో అతను 57 సగటుతో 172 రన్స్ చేశాడు. గ్రూపు ఏ మ్యాచ్‌లో కివీస్‌పై 79 రన్స్, ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 45 రన్స్, ఇక ఫైనల్లో 48 రన్స్ చేశాడు

# ఎంఎస్ ధోనీ ఖాతాలో మరో రికార్డు.. 43 ఏళ్ల వయసులో ఆ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా..

ఎంఎస్ ధోనీ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మైదానంలో ఎంతో కూల్‌గా కనిపించే ధోనీకి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన్ని అంతా ముద్దుగా తలా అని పిలుచుకుంటుంటారు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 (ఎఖఒ 2025)లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఎంఎస్ ధోనీ మరో రికార్డు సాధించారు.ఐపీఎల్‌లో భాగంగా సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్‌పై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో ధోనీ కీలకంగా వ్యవహరించారు. కేవలం 11 బంతుల్లో అజేయంగా 26 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. 43 సంవత్సరాల 282 రోజుల వయసులో ఈ అవార్డు అందుకున్న క్రికెటర్‌గా ధోనీ నిలిచారు. అతి ఎక్కువ వయసులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.2014లో ప్రవీణ్ తంబే 42 సంవత్సరాల 209 రోజుల వయసులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఇప్పుడు తంబే రికార్డును ధోనీ బ్రేక్ చేశారు.




మరోవైపు, 2011లో షేన్ వార్న్ రెండుసార్లు ఈ అవార్డు గెలుచుకున్నాడు. 41 సంవత్సరాల 223 రోజుల వయసులో, 41 సంవత్సరాల 211 రోజుల వయసులో వార్న్ అవార్డు అందుకున్నాడు. 2013లో ఆడమ్ గిల్‌క్రిస్ట్ 41 సంవత్సరాల 181 రోజుల వయసులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఖాతాలో వేసుకున్నాడు.ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ వరుస ఓటములకు ఫుల్‌స్టాప్ పడింది. ప్లేఆఫ్స్ రేసులో నిలువాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో సత్తాచాటింది. సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్‌పై విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని చెన్నై 5 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లలో 168 స్కోరు చేసింది. శివమ్ దూబే(37 బంతుల్లో 43 నాటౌట్, 3 ఫోర్లు, 2సిక్స్‌లు), ధోనీ(11బంతుల్లో 26 నాటౌట్, 4ఫోర్లు, సిక్స్) జట్టు విజయంలో కీలకమయ్యారు.

## ఆ అనారోగ్య సమస్యలుంటే యాలుకలు తినకూడదు.. డేంజర్!!



వంటల్లో సువాసన కోసం ఉపయోగించే మసాలా దినుసులలో యాలుకలు ఒకటి. పోషకాలు సమృద్ధిగా ఉండే యాలుకలు మంచి ఫ్లేవర్ ఇవ్వడంతో పాటుగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాలుకలు మౌత్ ఫ్రెషనర్ గా కూడా ఉపయోగపడతాయి. యాలుకలలో ఉన్న బోలెడన్ని ఔషధ గుణాలు మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదపడతాయి. అంతేకాదు క్యాన్సర్ వంటి సమస్యలు రాకుండా కాపాడతాయి. యాలుకలు డిప్రెషన్ ను తగ్గిస్తాయి.పాలలో చిటికెడు యాలకుల పొడి వేసుకుని తాగితే మెటబాలిజం కూడా మెరుగుపడుతుంది. బీపీ, షుగర్ వ్యాధులను కంట్రోల్ చేసే గొప్ప గుణాలు యాలుకలకు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న యాలుకలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే యాలుకలు కొంతమందికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు యాలకులను అసలు తీసుకోకూడదని చెబుతున్నారు.యాలుకలు తీసుకోకుండా జాగ్రత్త పడవలసిన వారు ఎవరు? ఏ అనారోగ్య సమస్యలు ఉన్నవారు యాలుకలు తీసుకోకూడదు? వంటి అంశాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గర్భధారణ సమయంలో అధిక మొత్తంలో యాలకులు తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు యాలుకలు తినే అలవాటు ఉంటే కచ్చితంగా ఒకసారి వైద్యున్ని సంప్రదించాలి.అంతేకాదు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు యాలుకలను అస్సలు తీసుకోకూడదు ఒకవేళ అలాంటి వారు ఎవరైనా యాలకులను తీసుకుంటే వారికి శ్వాసకోశ సమస్యలు మరింత రెట్టింపు అవుతాయి. ఇక అలర్జీలతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. యాలుకలు అలర్జీలను మరింత పెంచి అనవసరపు ఇబ్బందులను కలిగిస్తాయి.దగ్గు సమస్యతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. అంతేకాదు బాగా వికారంగా అనిపించినప్పుడు కూడా యాలుకలు తీసుకోకూడదు. అలాంటి సమయంలో యాలుకలు తీసుకుంటే ఇబ్బంది ఎదురవుతుందని, వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ ఐదు సమస్యలు ఉన్నవారు యాలుకలకు దూరంగా ఉండడం మంచిది.

## వీటిని నూనెలో వేసి రాయండి.. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది!



అమ్మాయిలైనా, అబ్బాయిలైనా అందరూ జుట్టు విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే చాలామంది జుట్టు విషయంలో ఖరీదైన చికిత్సలు కూడా తీసుకుంటుంటారు. కానీ కరివేపాకు, మందార ఆకులు, వేప ఆకులతో కలిపిన నూనెను వాడితే అద్భుత ప్రయోజనాలున్నాయి. వీటికి గోరింటాకు ఆకులను కూడా కలిపితే జుట్టు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి సహజ పద్ధతిలో జుట్టును పెంచుతాయి కాబట్టి వెంటనే ప్రయోజనాలు కనపడవు.. కాస్తంత ఓర్పు ఉండాలి.. ఎక్కువ కాలం ఉపయోగించాలి.. అప్పుడే మంచి ఫలితాలను అందుకుంటారు.పార్లర్లలో చేసే చికిత్సలకు దూరంగా ఉండాలి. వాటిల్లో కెమికల్స్ ఉంటాయి. కరివేపాకును మెత్తగా రుబ్బి పేస్ట్ లా చేయాలి. దాన్ని కొబ్బరినూనెలో వేసి మరిగించాలి. దాన్ని చల్లబరిచిన తర్వాత తలకు పట్టించాలి. నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఒక గంటసేపు అలా వదిలేసి తర్వాత తేలికపాటి షాంపూతో స్నానం చేయాలి. కరివేపాకుతో హెయిర్ మాస్క్ చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జుట్టు పెరుగుతుంది.మందార ఆకులను పేస్ట్ లా చేసి జుట్టుకు పట్టించాలి. దీనివల్ల వెంట్రుకలు మృదువుగా మారతాయి. మందార ఆకులను గోరింట ఆకులతో కలిపి రుబ్బుకోవాలి. వాటికి వేప ఆకులను కూడా జోడించాలి. తలలో దురదను దగ్గిస్తుంది. ఈ పేస్ట్ లో పెరుగు కూడా కలుపుకోవచ్చు. తలపై ఈ పేస్ట్ ను పూర్తిగా పట్టించి గంటసేపు అలా వదిలేయాలి. అనంతరం తలస్నానం తర్వాత జుట్టు ఆరిపోవడానికి ఎటువంటివి వాడొద్దు. తడి జుట్టు దానంతటదే ఆరిపోనివ్వాలి. హెయిర్ డ్రయ్యర్ ను అసలు వాడొద్దు. జుట్టు ఆరిపోయిన తర్వాత కావాలంటే నూనె రాసుకోవచ్చు.

## ఈ ఫుడ్స్ తింటే 32రకాల ప్రమాదకర వ్యాధులు; ప్రాణాంతకం..తాజా షాకింగ్ అధ్యయనం!!

మారుతున్న కాలంలో పరుగుల ప్రపంచంలో చాలామంది అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ కు అలవాటు పడుతున్నారు. అయితే ఇది డేంజర్ అని, ఇటువంటి ఆహారాలు తినడం వల్ల అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇంకా చెప్పాలంటే ప్రాణాలకే ప్రమాదం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. తాజాగా ఓ అధ్యయనం ద్వారా శాస్త్రవేత్తలు వెల్లడించారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల ఏకంగా 32 రకాల ప్రమాదకర వ్యాధులు వస్తాయని వారు చెప్తున్నారు. ఆస్ట్రేలియా, అమెరికా, ఫ్రాన్స్, ఐర్లాండ్ దేశాలకు చెందిన పరిశోధకులు చేసిన కొత్త అధ్యయనంలో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల మానసిక, శ్వాసకోశ , హృదయ, జీర్ణకోశ సమస్యలు వస్తాయని, మొత్తం 32 ప్రమాద కర వ్యాధులు వస్తాయని బ్రిటీష్ జర్నల్ లో వారు పేర్కొన్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ వీటి వల్ల మరణాలు సంభవించిన కేసులు కూడా ఉన్నాయని, సీరియస్ గా తీసుకోవాలని వారు చెప్పారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల గుండె సంబంధిత జబ్బులు పెరిగి, అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!

చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్మును నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులు శుభ్రపడతాయి అని చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు. ఊపిరితిత్తులను



శుభ్రం చేసుకోవాలనుకునే వారు ప్రతిరోజు ఒక చిన్న అల్లం ముక్కను ఏదో ఒక రూపంలో తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అల్లం టీ తాగినా, ఏదైనా సలాడ్లలో అల్లం ను ఉపయోగించినా, మరే రకంగా అయినా నిత్యం అల్లం తీసుకున్నా అల్లం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం కూడా మన ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తుల అనారోగ్యంతో బాధపడేవారు, ఇన్ఫెక్షన్లతో సతమతమయ్యేవారు ఈ నేచురల్ రెమెడీస్ ను ట్రై చేసి ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుకోవచ్చు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.. నమ్మండి!!



ఎప్పుడూ ఇంటెడు చాకిరితో అలసిపోయే మహిళలకు తమ ఆరోగ్యం విషయంలో విపరీతమైన నిర్లక్ష్యం ఉంటుంది. ఏ అనారోగ్య సమస్య వచ్చినా ఒక టాబ్లెట్ వేసుకుని తగ్గిపోతుందిలే అనే ధోరణి మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో కుటుంబసభ్యుల అవసరాలు తీర్చే మహిళలు, భర్త అవసరాలు తీరుస్తూ, పిల్లలను తీర్చిదిద్దుతూ పెంచే మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుంది అన్న విషయాన్ని మహిళలు ముందుగా గుర్తించాలి. ఉద్యోగాలు చేసే మహిళలు సైతం ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదు. ముఖ్యంగా మహిళల్లో పోషకాహార లోపం ఉంటుంది. దీనివల్ల మహిళలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి మహిళలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. అంతేకాదు మహిళలు పిల్లల్ని కనటం వంటి పునరుత్పత్తి కారకాలతో కూడా శక్తి హీనులుగా మారుతున్నారు. మహిళలలో విటమిన్ డీ3 లోపం కూడా ఎక్కువగా ఉంటుంది. అయితే వారిలో ఎముకల పుష్టి కోసం, 35 సంవత్సరాల వయసు నుండే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ంఖ అఖూ ఉద్యోగులకు షాకిచ్చిన ంఖ పోలీసులు మహిళలలో ప్రతీనెలా రుతు చక్రం కారణంగా కూడా రక్త హీనత ఏర్పడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుంది. ఐరన్ లోపం వస్తుంది. కాబట్టి మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇక ఉద్యోగంతో పాటు ఇంటిని మెయింటైన్ చేస్తున్న మహిళలలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మహిళలు మానసికఆరోగ్యం కోసం కూడా తగిన ప్రయత్నాలు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం కోసం యోగా చెయ్యటం మంచిది. ఇక మహిళలు ప్రతీరోజూ వ్యాయామం చెయ్యటం మంచిది. శారీరక ఆరోగ్యం కాపాడుకుంటేనే మానసికంగానూ బలంగా ఉంటారు. కాబట్టి శారీరక ఆరోగ్యంపై ముందు ప్రధానంగా దృష్టి సారించాలి. ఇంట్లో ఎంత పని ఒత్తిడి ఉన్నా మహిళలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కనీసం ఆరు నెలలకు ఒకసారైనా జనరల్ చెకప్ చేయించుకోవాలి. ాఎవబతిబిఎ: ఆందోళనకరంగా చిన్నారులలో ఊబకాయం: కారణాలేంటి, నివారణా చర్యలేంటి? ఖచ్చితంగా తెలుసుకోండి!! ఇటీవల కాలంలో మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న కారణంగా మహిళలు క్యాన్సర్ పై అవగాహనతో పాటు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇలా మహిళలు తమ ఆరోగ్యాన్ని ముందు కాపాడుకుంటే కుటుంబాన్ని కాపాడగలుగుతారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటె సమాజం ఆరోగ్యకర సమాజంగా మారుతుంది. కాబట్టి మహిళలూ మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత.


## హాట్ వాటర్, కూల్ వాటర్.. మీ ఆరోగ్యానికి ఏ నీరు తాగితే మంచిది!!

మానవ జీవనానికి ఆధారం నీళ్లు. మనిషి నీళ్లు తాగకుంటే బ్రతకడం కష్టం. నీరు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి, విధులు సక్రమంగా జరగడానికి కీలకపాత్ర పోషిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే గొప్పలక్షణం నీటికి ఉంది. మన శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. పోషకాల శోషణకు మద్దతుని ఇస్తుంది. శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి, మన శరీరంలోని అవయవాలు, కణజాలాలను ఆరోగ్యంగా ఉంచడానికి నీరు దోహదం చేస్తుంది.అయితే ఇక నీటిని తాగే విషయంలో కొంతమంది చల్లటి నీళ్లను తాగడానికి ఇష్టపడతారు. కొందరు వేడి నీటిని తాగడానికి ఇష్టపడతారు. అయితే మనం తాగే నీళ్ల యొక్క ఉష్ణోగ్రత మన వ్యక్తిగత ఆసక్తిని బట్టి, నిర్దిష్ట వాతావరణ పరిస్థితులను బట్టి మారవచ్చు. అయితే బాగా వేడి నీళ్లను, విపరీతంగా కూల్ వాటర్ ను కూడా తాగకూడదు.అసలు మనం నీళ్లను తాగేటప్పుడు ఎటువంటి నీళ్లను తాగాలి? వేడి నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? చల్లటి నీళ్లను తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.వేడి నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వేడినీరు శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. మన శరీరం నుండి టాక్సిన్లను బయటకు పంపుతుంది.మన శారీరక బరువు తగ్గడానికి వేడి నీళ్లు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. వేడి నీళ్లను తాగడం వల్ల జలుబు తగ్గుతుంది. గొంతు నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. బహిష్టు నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక చల్లటి నీటిని తాగడం వల్ల కూడా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే అతి చల్లని నీటిని తాగడం మంచిది కాదు.చల్లటి నీటిని తాగడం వల్ల శారీరక శ్రమ ఎక్కువగా చేసిన వారి శరీర ఉష్ణోగ్రత చల్లబడుతుంది. వారి పనితీరు మెరుగుపడుతుంది. అథ్లెటిక్ ల పనితీరు మెరుగుపడుతుంది. చల్లటి నీరు తాగడం వల్ల కండరాల నొప్పి, వాపు తగ్గుతుంది. తీవ్రమైన శారీరక వ్యాయామం తర్వాత చల్లటి నీళ్లను తాగడం మంచిది.




చల్లటి నీళ్లను తాగడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది.చల్లటి నీరు కూడా బరువు తగ్గించే ప్రయత్నాలకు మద్దతు నిస్తుంది. చల్లటి నీళ్ల శరీరాన్ని మనసును రిఫ్రెష్ చేస్తుంది. ఇది చురుకుదనాన్ని, ఏకాగ్రతను, మానసిక పనితీరును పెంచుతుంది. వడదెబ్బ నుండి ఉపశమనం కలిగిస్తుంది. చల్లటి నీరు తల మరియు మెడ ప్రాంతంలో రక్తనాళాలకు రిలీఫ్ నిస్తుంది.మైగ్రేన్, టెన్షన్ తలనొప్పిని తగ్గిస్తుంది. శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. కాబట్టి వేడి నీళ్లు అయినా, చల్లటి నీళ్లయినా తాగిన వారికి మేలునే చేస్తాయి. కాకుంటే అతి సర్వత్ర వర్జయేత్ తన విషయాన్ని గుర్తుపెట్టుకుని అధిక వేడి, అతి శీతల నీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది.

## పగటిపూట నిద్ర మిమ్మల్ని ఇబ్బందిపెడుతుందా? అయితే ఇలా చెయ్యండి!!



నిద్ర.. చాలామంది జీవితంలో ఇది అతిపెద్ద సమస్య. రాత్రిపూట నిద్రపోకపోవడం కొంతమంది సమస్య అయితే, పట్టపగలు విపరీతమైన నిద్ర వస్తూ ఉండడం మరికొంతమంది సమస్య. పగటిపూట నిద్ర రావడం అనేది ప్రస్తుతం చాలామంది ఫేస్ చేస్తున్న ప్రధాన సమస్య. అయితే పగటిపూట నిద్ర ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పగటిపూట నిద్రపోతే పనిచేయాలని అనిపించకపోవడం మాత్రమే కాకుండా, మీ ఉత్పాదక శక్తి కూడా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి పగటిపూట పనిచేస్తున్న సమయంలో విపరీతమైన నిద్ర వస్తుంది. దీంతో వారు వారు చేసే ముఖ్యమైన పనిని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు. అయితే ఇలాంటి సమస్యను ఫేస్ చేస్తున్నవారు కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ పగటి నిద్ర నుంచి ఉపశమనం ఇచ్చే ఆ చర్యలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది రాత్రి సమయంలో ఎక్కువగా మెలకువగా ఉండి పగటిపూట నిద్రపోతూ ఉంటారు. అలా నిద్రపోయే వారిలో స్లీపింగ్ సైకిల్ చెడిపోతుంది. స్లీపింగ్ సైకిల్ చెడిపోతే శారీరకంగానూ అనేక రుగ్మతలు వస్తాయి. సదరు వ్యక్తుల మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి పగటిపూట నిద్రను నివారించడానికి ముందు రాత్రి పూట నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకోవాలి. రాత్రి 7 నుండి 8 గంటల పాటు నిద్ర పోతే పగటిపూట నిద్ర సమస్య రాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇక పగటిపూట నిద్రకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నిద్ర వచ్చినట్టు అనిపిస్తే పదినిమిషాలపాటు నడక మిమ్మల్ని శక్తివంతం చేస్తుందని, నిద్ర పోకుండా ఆపుతుంది అని చెబుతున్నారు. అప్పటికి కూడా మిమ్మల్ని నిద్ర దేవత ఆవహిస్తుంటే ఒక గంట సేపు నిద్రపోయి ఆపై మళ్ళీ ఫ్రెష్ గా లేచి పని చేసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిపూట నిద్రపోకపోతేనే పగటిపూట నిద్ర వస్తుందని, ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలంటే రాత్రి నిద్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని చెబుతున్నారు. ఏపీకి మళ్లీ జగనే సీఎం రాత్రి నిద్ర పోకుంటే పగలంతా బద్ధకంగా నిద్ర వస్తున్నట్టుగా, సోమరితనంగా అనిపిస్తుందని చెబుతున్నారు. పగటిపూట ఎక్కువగా మంచం మీద పడుకోవడం మానుకోవాలని, అప్పుడు పగటిపూట నిద్ర రాకుండా ఉంటుందని చెబుతున్నారు.




# అందులో సునీల్ రికమండేషన్ హీరోనా!



: సునీల్ సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. కమెడియన్ గా, హీరోగా నటించిన సునీల్ ఇప్పుడు విలన్ పాత్రలు పోషిస్తూ సక్సెస్ అవుతున్నాడు. వైవిధ్యమైన ఆహార్యంతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నాడు. ఇటీవల రిలీజ్ అయిన తమిళ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన సినిమాలో సునీల్ పాత్రకు మంచి వెయిట్ ఉంది. సాధారణంగా తమిళ సినిమాల్లో తెలుగు నటులకు అవకాశాలు రావడం కష్టమైన పనే. కోలీవుడ్ నటులకు ఇచ్చిన ప్రాధన్యత అక్కడ దర్శక హీరోలు తెలుగు నటులకు ఇవ్వరు. అందులోనూ తెలుగు వాళ్లతో టచ్ లో లేని తమిళ దర్శకులు అసలే ఛాన్స్ ఇవ్వరు. అయితే ఆధిక్ రవిచంద్రన్ సునీల్ ని ఎంపిక చేయడం అన్నది సర్ ప్రైజ్ అనే చెప్పాలి. మరి ఈ ఛాన్స్ ఎలా సాధ్యమైంది? అంటే అందుకు అసలు కారకుడు హీరో అజిత్ అని తేలింది. ఈ విషయాన్ని స్వయంగా ఆధిక్ రవిచంద్రన్ తెలిపాడు. సినిమా సక్సెస్ అయిన నేపథ్యంలో హైదరాబాద్ లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఆధిక్ ఈ విషయాన్ని చెప్పాడు. సునీల్ పాత్ర సినిమా కు కీలకంగా మారడం విశేషమన్నారు. ఈ సినిమాకు తెలుగు నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. మెట్రో పాలిటన్ ఆడియన్స్ ఈ సినిమాకు బాగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా ప్రారంభమైన పావుగంట బోర్ కొట్టినా? అజిత్ గ్యాంగ్ స్టర్ అంశం రివీల్ అయిన దగ్గర నుంచి చివరి వరకూ స్క్రీన్ ప్లే పరుగులు పెట్టిస్తుంది. ఎక్కడా ల్యాగ్ లేకుండా ఇంట్రెస్టింగ్ గా కథను, కథనాన్ని నడిపించారు. ఈ సినిమా విజయంతో ఆధిక్ రవిచంద్రన్ కు మంచి అవకాశాలు అందుకుంటాడు. ఇప్ప టికే ఆధిక్ పై టాలీవుడ్ హీరోల కన్ను పడిందనే వార్త ప్రచారంలోకి వస్తోంది.

# హిట్ 3 ట్రైలర్.. నరకాన్ని తలపిస్తోన్న అర్జున్ సర్కార్ ఊచకోత

నాచురల్ స్టార్ నాని నుంచి మరోసారి ఓ డిఫరెంట్ గెటప్‌లో మాస్ ట్రాన్స్ఫర్మేషన్‌ను చూపించే ట్రైలర్ వచ్చేసింది. మే 1న విడుదల కానున్న హిట్ 3: ది థర్డ్ కేస్ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఆ ట్రైలర్ చూస్తే నాని తన క్యారెక్టర్ లో ఎలాంటి మాస్ ఫెవర్ తీసుకురాబోతున్నాడో స్పష్టమవుతుంది. ఈసారి నాని పాత్ర పేరు అర్జున్ సర్కార్. ఓ బ్రూటల్ పోలీస్ అధికారిగా కనిపిస్తున్న నాని పాత్రలో ఎన్నో లేయర్స్ ఉన్నాయి.ˉ, విభిన్న లైటింగ్ స్కీమ్స్‌తో కనిపించడం సినిమాకు ఉన్న కొత్త వాతావరణాన్ని తెలిపేలా ఉంది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టెక్నికల్‌గా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ట్రైలర్‌లో నాని ఊచకోత సీన్లు నిజంగా గుగుర్పొట్టేలా ఉన్నాయి. జనంలో ఉంటే అర్జున్.. క్రిమినల్స్ మధ్యలో ఉంటే సర్కార్.. అని క్యారెక్టర్ ను బలంగా హైలెట్ చేశారు. క్రిమినల్స్ ను అసలు ఏమాత్రం వదిలి పెట్టకూడదనే తత్వంతో ఉండే అర్జున్ సర్కార్ లో ఓ లవ్ ఏమోషన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అతని క్యారెక్టర్ ను చాగంటి ప్రవచనంతో హైలెట్ చేయడం మరో విశేషం. ముఖ్యంగా ఓ డ్రింక్ సీన్ తర్వాత ఆయన మెల్లిగా రగిలిపోతూ అరుస్తూ చెప్పే డైలాగ్ "అబ్కి బార్ అర్జున్ సర్కార్" మాస్ బ్లాక్ బస్టర్ వేటకు సంకేతమవుతుంది. ఈసారి నాని తన కంఫర్ట్ జోన్‌ను దాటి వెళ్లి మరింత హోరాహోరీగా, ఊహించని యాంగిల్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్‌ను చూస్తే, కథలో ఏదో జరుగుతుందనే ఆసక్తి కలుగుతుంది. కథ అంతా చెప్పకుండా, కేవలం క్యారెక్టర్ హైలైట్స్, విజువల్స్, మూడ్‌ను చూపించి ప్రేక్షకుడిని ఆకర్షించే విధంగా కట్ చేశారు. నాని కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లో డిఫరెంట్ ఎనర్జీ




కనిపిస్తుంది. ముఖ్యంగా చంపే విధానం నరకాన్ని తలపించేలా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో మిక్కీ జే మేయర్ మరోసారి తన మార్క్ చూపించారు. ట్రైలర్‌కు అతని సంగీతం అదనపు బలంగా మారింది. అలాగే ప్రొడక్షన్ డిజైన్, స్టైలిష్ ఫ్రేమ్స్ సినిమాను విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌గా మలుస్తున్నాయి. నిర్మాత ప్రశాంతి త్రిపినేని సినిమా కంటెంట్‌కి ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో నిర్మించడం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తానికి 'హిట్ 3' ట్రైలర్ చూసిన తరువాత అందరిలోనూ ఒకే మాట వినిపిస్తుంది "ఈసారి నాని ఊచకోత గట్టిగానే ఉండబోతోంది.. బ్రూటల్ అర్జున్ సర్కార్" అని కామెంట్ చేస్తున్నారు. మే 1వ తేదీన ఈ సినిమా థియేటర్లలోకి వస్తోంది. ఇప్పటివరకు మెల్లిగా వెళ్లిన హిట్ ఫ్రాంచైజీకి ఈసారి నాని రూపంలో బిగ్ బాంగ్ అనిపించేలా ఉంది.




# నిర్మాణ రంగంలోకి హీరోయిన్ నాల్గవ ప్రాజెక్ట్!




బాలీవుడ్ లో హీరోయిన్ గా అలియాభట్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో సైతం అవకాశాలొస్తున్నా? మాతృ భాషపై మమకారంతో అక్కడే కొనసాగుతుంది. తెలుగు సినిమాల్లో బిజీ అవ్వడానికి ఇంకా ముందుంది సమయం అంటూ వెయిట్ చేస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం క్షణం తీరిక లేకుండా గడుపుతుంది. అలాగే సొంతంగా ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్ నిర్మాణ సంస్థను స్థాపించి ఆ రంగంలోనూ బిజీగా ఉంది. ఇప్పటికే 'డార్లింగ్స్', 'జిగ్రా' లాంటి చిత్రాలు నిర్మించింది. 'పోచర్' అనే టీవీ సిరిస్ ను నిర్మించి తొలి సక్సెస్ అందుకుంది. క్రైమ్ డ్రామా ప్రేక్షకుల్ని బాగానే ఎంగేజ్ చేసింది. ఈ సిరీస్ ను సూపర్ స్టార్ మహేష్ కూడా ప్రశంసిస్తూ అప్పట్లో సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టడం తెలుగింట కలిసొచ్చింది. 'డార్లింగ్స్' యావరేజ్ గా ఆడగా 'జిగ్రా' ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత మళ్లీ సొంత సంస్థలో సినిమా నిర్మాణం చేపట్టలేదు. అయితే తాజాగా అమ్మడు మరోటీవీ సిరీస్ నిర్మించడానికి రెడీ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ తో కలిసి ఈ సిరీస్ నిర్మిస్తుంది. కొత్త ప్రతిభావంతుల్ని ప్రొత్సహిస్తూ చేస్తోన్న సిరీస్ ఇది. కొత్త వాళ్లను మాత్రమే తెరకు పరిచయం చేయాలనే లక్ష్యంతో అలియా భట్ ఈ ప్రాజెక్ట్ టేకప్ చేస్తుంది. దీనికి సంబంధించిన అధికా రిక వివరాలు త్వరలోనే అలియా స్వయంగా ప్రకటించనుందని సమాచారం. ఇండస్ట్రీలో తాను ఎదగడమే కాకుండా ఔత్సాహికుల్ని కూడా తెరపైకి తీసుకురావాలనే అలియా ఆలోచన ఎంతో గొప్పది. అవకాశాల కోసం ఎంతో మంది ప్రతిభావంతులు ఎదురు చూస్తున్నారు. అవకాశాలు అందుకున్న వారంతా ఓ టీటీలో సక్సెస్ అయిన తర్వాత వెండి తెరకు ప్రమోట్ అవుతున్నారు. ఇంకా చెప్పాలంటే? వెండి తెరను మించి బుల్లి తెర ఇప్పుడు ఇండస్ట్రీని ఏల్తుంది అన్నది వాస్తవం.

# 'వార్ 2' కోసం మళ్లీ అరవింద సమేత సీన్ రిపీట్!

జక్కన్న తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా విజువల్ వండర్ ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో ఎన్టీఆర్ క్రేజ్ దేశ వ్యాప్తం అయింది. కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ పలికించిన హావ భావాలకు, కళ్లతో పలికించిన నటనకుగానూ యావత్ దేశం మొత్తం ఫిదా అయింది. అంతే కాకుండా బాలీవుడ్ మేకర్స్‌తో పాటు స్టార్స్ కూడా ఎన్టీఆర్ నటనకు ఫిదా అయ్యారు. అందులో భాగంగానే ఎన్టీఆర్‌కు 'వార్ 2'లో నటించే క్రేజీ ఆఫర్ దక్కడం తెలిసిందే. 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న ఈ మూవీలో హృతిక్ రోషన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. యష్‌రాజ్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. తొలి సారి ఎన్టీఆర్ నటిస్తున్న బాలీవుడ్ మూవీ కావడంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం చాలా ఆసక్తిగా



ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశ నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉంది. దీనికి తోడు సమయం వచ్చినప్పుడల్లా యంగ్ టైగర్ ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ ఈ ప్రాజెక్ట్‌పై హీరో హృతిక్ రోషన్ హైప్‌ని క్రియేట్ చేస్తున్నారు. 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని ఈ ఏడాది ఆగస్టు 14న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో తొలి సారి ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారని, ఆ క్యారెక్టర్ హృతిక్‌ని మించి పవర్‌ఫుల్‌గా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు దీనికిపై టీమ్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ఇదే నిజమని అంతా భావిస్తున్నారు. త్వరలోనే ఈమూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్‌పై అంచనాలు తారా స్థాయికి చేరడంతో సౌత్‌లోనూ ఈ మూవీకి భారీ ఓపెనింగ్స్ దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ తాజాగా బయటికి వచ్చి చక్కర్లు కొడుతోంది. 'అరవింద సమేత' ఓపెనింగ్ సీన్‌లో ఎన్టీఆర్ షర్ట్ లేకుండా నటించి కేకపుట్టించిన విషయం తెలిసిందే. 'వార్ 2'లోనూ ఆ ఫీట్‌ని రిపీట్ చేసి ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పించనున్నాడట. సినిమాలో 10 నుంచి 20 నిమిషాల పాటు ఎన్టీఆర్ షర్ట్ లేకుండా కనిపిస్తాడట. ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్‌లో భారీ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందని, ఈ యాక్షన్ సన్నివేశాల్లో ఎన్టీఆర్ షర్ట్ లేకుండా కనిపించి ఫ్యాన్స్‌కి ఐఫీస్ట్ ఇవ్వబోతున్నాడని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఎన్టీఆర్ సిక్స్ ప్యాక్ బాడీతో కనిపించనున్న ఈ యాక్షన్ సీన్ సినిమాకు హైలైట్‌గా నిలవనుందని ఇన్ సైడ్ టాక్.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**